TGTEL/25/A3750

... నిజమే ...

# నిజాయితీ

https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బొడ్డుపల్లి మల్లయ్య సంపుటి 1 సంచిక 63 నెట్‌వర్క్ ఇంచార్జ్ & మెయింటెనెన్స్ : గుండూర్ శ్యామ్ . బుధవారం 21 జనవరి 2026 వెల 4:00

"నిజాయితీ" ఒక ముఖ్యమైన నైతిక లక్షణం ఇది విశ్వసనీయత, విధేయత మరియు సమగ్రతను పెంచుతుంది.

## తెలంగాణకు యూఏఈ గుడ్ న్యూస్..

# ఫ్యూచర్ సిటీ కోసం ముందడుగు



**హైదరాబాద్, జనవరి 20 (నిజాంయితి) :** ప్రపంచ స్థాయి నగరంగా భారత్ ఫ్యూచర్ సిటీని తీర్చిదిద్దే దిశగా తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పనిచేయడానికి యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉందని యూఏఈ ఆర్థిక, పర్యాటక శాఖ మంత్రి హెచ్.ఈ. అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మార్రీ స్పష్టం చేశారు. ప్రపంచ ఆర్థిక వేదిక-2026 సదస్సులో భాగంగా దావోస్‌లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మంగళవారం ఆయన కీలక భేటీ నిర్వహించారు.

ఈ సమావేశంలో 'తెలంగాణ రైజింగ్' ప్రతినిధి బృందంతో కలిసి రాష్ట్రంలో చేపట్టనున్న భారీ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, ముఖ్యంగా భారత్ ఫ్యూచర్ సిటీ అభివృద్ధి అవకాశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర దీర్ఘకాలిక అభివృద్ధి దిశను వివరిస్తూ 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్ను యూఏఈ మంత్రికి వివరించారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు.

భారత్ ఫ్యూచర్ సిటీ ప్రాజెక్ట్‌పై సీఎం ప్రత్యేకంగా దృష్టి సారించారు. దేశంలోనే తొలి నెట్-జీరో గ్రీన్‌ఫీల్డ్ స్మార్ట్ సిటీగా ఈ నగరాన్ని అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. సుమారు 30 వేల ఎకరాల్లో విస్తరించే ఈ నగరంలో ఏఐ, విద్య, ఆరోగ్యం, పరిశ్రమలు, నివాసాలు, వినోద రంగాలకు ప్రత్యేక జోన్లు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. ఇప్పటికే మారుబేని, సెమ్‌కార్ప్ వంటి అంతర్జాతీయ సంస్థలు ఈ ప్రాజెక్ట్‌లో భాగస్వాములుగా ఉన్నాయని, తాజాగా రిలయన్స్ గ్రూప్ వంతారాతో కలిసి ఫ్యూచర్ సిటీలో ప్రపంచ స్థాయి జూ ఏర్పాటు కోసం అవగాహన ఒప్పందం కుదిరిందని సీఎం వెల్లడించారు. తెలంగాణతో వ్యూహాత్మక భాగస్వామ్యం ఏర్పాటుకు యూఏఈ ప్రభుత్వం ఆసక్తిగా ఉందని అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మార్రీ తెలిపారు. భారత్ ఫ్యూచర్ సిటీ వంటి ప్రాజెక్టులు వేగంగా ముందుకు సాగేందుకు రెండు ప్రభుత్వాల అధికారులతో సంయుక్త టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. అలాగే యూఏఈ ఫుడ్ క్లస్టర్‌తో కలిసి తెలంగాణ గ్రామీణ, వ్యవసాయ ఆధారిత ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేసే అవకాశాలపై కూడా చర్చించామని చెప్పారు.

ఈ కీలక సమావేశంలో తెలంగాణ తరఫున ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. దావోస్ వేదికగా జరిగిన ఈ భేటీ, తెలంగాణకు అంతర్జాతీయ పెట్టుబడులు, ప్రపంచ స్థాయి భాగస్వామ్యాలకు బలమైన పునాది వేస్తుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## ఎమ్మెల్యే చేతుల మీదుగా కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ క్యాలెండర్ ఆవిష్కరణ.



**నాగర్‌కర్నూల్, జనవరి 20 (నిజాయితి) :** తెలంగాణ స్టేట్ మెడికల్ అండ్ హెల్త్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన సంవత్సర 2026 క్యాలెండర్ను మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. యూనియన్ గౌరవాధ్యక్షులు వంకేశ్వరం నిరంజన్, డిస్టిక్ ప్రెసిడెంట్ రాంచందర్ జి. వర్కింగ్ ప్రెసిడెంట్ రామచంద్రయ్య, వైస్ ప్రెసిడెంట్ నరేష్, ట్రెజరీ సందీప్. రాజశేఖర్, జనరల్ సెక్రెటరీ శ్రీను. నిరంజన్. ఆర్గనైజ్ సెక్రెటరీ బంగారయ్య. ఈ కార్యక్రమంలో. భూపతి కృష్ణ సాగర్ జయప్రకాష్ బాలస్వామి. పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ వద్దు సైఫరాబాద్ ముద్దు




**రాజేంద్రనగర్, జనవరి 20 (నిజాయితి) :** రంగారెడ్డి జిల్లా ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటియుసి) కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో అరంగర్ చౌరస్తాలోని హైదరాబాద్ వద్దు, సైబరాబాద్ ముద్దు, హైదరాబాద్ జిల్లా వద్దు, రంగారెడ్డి జిల్లా ముద్దు, కాటేదాన్ ప్రాంతంలోని పరిశ్రమలను తరలించకూడదు. అని నినాదాలు ఇస్తూ నిరసన, ధర్నా కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీధర్ రెడ్డి, నిరంజన్, పాషా, నరసింహ, బాలరాజ్, ఆనంద్, రాజు, లక్ష్మారెడ్డి, వెంకట్ రెడ్డి, మహేష్ యాదవ్, బాబు, బాలు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి ప్రాణాలను బలిగొన్న విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం

## కరెంటు షాక్‌తో 9వ తరగతి విద్యార్థి మృతి

**తాడూరు, జనవరి 20 (నిజాయితి) :** నాగర్‌కర్నూల్ జిల్లా తాడూర్ మండలం ఇంద్రకల్ గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది బుధవారం ఉదయం ప్రభుత్వ పాఠశాల ప్రహరి గోడ పక్కనే ఉన్న విద్యుత్ స్తంబానికి ఉన్న బిగు వైరుకు విద్యుత్ పాసవుతున్న సంగతి తెలియక ఆటల పోటీల సందర్భంగా బయట ఆడుకుంటూ పట్టుకున్న 9వ తరగతి విద్యార్థి అకస్మాత్తుగా నేల కూలిపోయాడు. వెంటనే పమ్రాదానికి గురైన విద్యార్థిని తోటి విద్యార్థులు, ఉపాధ్యాయులు జిల్లా జనరల్ ఆసుపత్రికి తరలించారు. అయినా ఫలితం లేకపోయింది. అప్పటికే అబ్బాయి మృత్యువడిలోకి చేరినట్లు వైద్యులు నిర్ధారించారు. ఇందక్రల్ గ్రఆమానికి చెందిన మల్లేష్ లక్ష్మమ్మ దంపతఉల రెండవ కుమారుడైన లోకేష్(14) ఈ విధంగా దుర్మరణం చెందిన విఝయం తెలుకున్న గ్రామస్తులనేక మంది జిల్లా ఆసుపత్రికి చేరుకున్నారు. పాఠశాల వద్ద ఉన్న స్తంభం బిగు వైరుకు విద్యుత్ పాసవుతున్నా పట్టించుకోని విద్యుత్



అధికారుల నిర్లక్ష్యం వల్లనే ఇంతటి దారుణం చోటు చేసుకున్నదని గ్రామస్తులందరు తీవ్రంగా విద్యుత్ అధికారుల నిర్లక్ష్యాన్ని తప్పుబడుతున్నారు. సంబంధిత విద్యుత్ అధికారులపై తగిన చర్యలు చేపట్టి లోకేష్ కుటంబానికి న్యాయం చేయాలని కోరుతున్నారు.

**ఆసుపత్రికి తరలి వచ్చిన మాజీ ఎమ్మెల్యే మర్రి**

విషయం తెలిసిన వెంటనే మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి ఆసుపత్రికి చేరుకున్నారు. ముక్కుపచ్చలారని కుమారుడు అనుకోని విధంగా దూరమైనందుకు కన్నీరు మున్నీరైన బాలుడి తల్లిదండ్రులను మర్రి ఓదార్చారు.

# ఆ అధికారులు రిటైరైనా వదిలి పెట్టం - కేటీఆర్ హెచ్చరిక..!!

**హైదరాబాద్, జనవరి 20 (నిజాంయితి) :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేసారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ సీఎం కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చినా భయపడేది లేదన్నారు. ఇంకో వెయ్యి సెట్‌లు వేసినా ఎదుర్కోవటానికి రెడీగా ఉన్నామని స్పష్టం చేశారు. హరీశ్‌రావును జైలుకు పంపాలని రేవంత్‌రెడ్డి తహతహలాడుతున్నారని ఎద్దేవా చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణలో పాల్గొన్న అధికారుల ను రిటైర్ అయిన తర్వాత కూడా వదిలిపెట్టమని కేటీఆర్ హెచ్చరించారు.

మాజీ మంత్రి కేటీఆర్.. సీఎం రేవంత్ పై కీలక వ్యాఖ్యలు చేసారు. ప్రజా సమస్యలు పరిష్కరించక పోతే రేవంత్ రెడ్డిని వదిలేది లేదని హెచ్చరించారు. సుప్రీంకోర్టు కంటే రేవంత్‌రెడ్డి సిట్ పెద్దదా? అని ప్రశ్నించారు. బొగ్గు కుంభకోణంలో సీఎం బావమరిది సృజన్ రెడ్డి కింగ్ పిన్ అని ఆరోపణలు చేశారు. బొగ్గు కుంభకోణంపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. బొగ్గు కుంభకోణంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి కూడా భాగస్వామ్యం ఉందని కేటీఆర్ ఆరోపించారు. అందుకే కోల్ మినిస్టర్ కిషన్.. ఈ విషయంలో మౌనంగా ఉన్నారని చెప్పుకొచ్చారు. రేవంత్‌రెడ్డి బావమరిది కుంభకోణం బయట పెట్టినందుకే హరీశ్‌రావును విచారణపేరుతో వేధిస్తున్నారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ లొసుగులు బయటపెట్టిన ప్రతిసారీ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఎద్దేవా చేశారు. వాటాల పంచాయితీ వల్లే నైనీ బ్లాక్ టెండర్లను మల్లు భట్టి విక్రమార్క రద్దు చేశారని ఆరోపించారు.

సైట్ విజిట్ సర్టిఫికెట్ పెద్ద తప్పు అని కేటీఆర్ తెలిపారు. టెండర్లు వేస్తోన్న వారిపై సృజన్ రెడ్డి బెదిరింపులకు దిగుతున్నారని విమర్శించారు. నైనీ ఒక్కటే రద్దు చేస్తే సరిపోదని.. సృజన్ రెడ్డి దక్కించుకున్న టెండర్లనూ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో రేవంత్ కేబినెట్‌ను హరీశ్‌రావు ఫుట్‌బాల్ ఆడుకున్నారని సెటైర్లు వేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసుపై ఎందుకు ఒక్క అధికారిక ప్రెస్‌మీట్



పెట్టరని నిలదీశారు. విచారణ పేరుతో బీఆర్ఎస్ నాయకత్వాన్ని రేవంత్ సర్కార్ వేధిస్తోందని విమర్శించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కొడుకు భూ అరాచకాలపై సిట్ ఎందుకు వేయటం లేదని ఆయన ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో భాగస్వామ్యమైన అధికారులు నిష్పక్షపాతంగా విచారణ చేయాలని సూచించారు. రేపు అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్సేనని.. రేవంత్‌రెడ్డి ఆడే రాజకీయ క్రీడలో అధికారులు బలి కావొద్దని హితవు పలికారు. బీఆర్ఎస్ జెండా గద్దెలను ముట్టుకుంటే చూస్తూ ఊరుకోమన్నారు. పేమెంట్ కోటాలో రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారని.. ఇంకా ఆయనను సీఎంగా గుర్తించటం లేదని సెటైర్లు వేశారు.

TGTEL/25/A3750 ... నిజమే ...
నిజాయితి
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక


# బ్రిడ్జి స్థలాన్ని పరిశీలించిన మంత్రి శ్రీహరి



**మక్తల్, జనవరి 20 (నిజాయితి) :** మక్తల్ నియోజకవర్గం ఆత్మకూరు పట్టణంలో పర్యటించారు రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి గారు. 123 కోట్లతో కృష్ణానదిపై జూరాల వద్ద నిర్మించనున్న బ్రిడ్జి దగ్గర గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి తో కలిసి మంత్రి పరిశీలించారు. కృష్ణా నదిపై నిర్మించనున్న బ్రిడ్జి పై సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం అన్నారు. బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే వనపర్తి నుండి మంత్రాలయం ఎమ్మిగనూరు వెళ్లే ప్రయాణికులకు దాదాపు 40 కిలోమీటర్ల దూరం తగ్గుతుందని మంత్రి తెలిపారు. వనపర్తి నుండి వయా కొత్తకోట, మదనాపురం, ఆత్మకూరు, గద్వాల మీదుగా మంత్రాలయం వెళ్ళొచ్చని మంత్రి తెలియజేశారు. నాలుగు లేన్ ల రహదారి ఏర్పడిన తర్వాత ఆత్మకూరులో రవాణా రద్దీ పెరుగుతుందని స్పష్టం చేశారు. ఆత్మకూరు, గద్వాల మధ్య రాకపోకలు సాగించే ప్రయాణికులకు చాలా సమయం పడుతుందని, బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే పావుగంట లోపే గద్వాల, ఆత్మకూరు కు చేరుకోవచ్చని మంత్రి తెలిపారు. ఈ వంతెనతో నాలుగు నియోజకవర్గాలకు లాభం చేకూరుతుందన్నారు. విద్యా వ్యాపారాలకు చాలా లాభం జరుగుతుందన్నారు. నెలన్నర లో వంతెన నిర్మాణ పనులు ప్రారంభించనున్నట్లు మంత్రి స్పష్టం చేశారు. ఇక్కడ వంతెన వస్తుందని ఎవరూ ఊహించలేదన్నారు. మక్తల్,గద్వాల, దేవరకద్ర, వనపర్తి శాసనసభ్యుల తరపున సీఎం కు కృతజ్ఞతలు తెలిపారు మంత్రి వాకిటి శ్రీహరి గారు.

మంత్రి గారు ఆత్మకూరు జూరాల వద్ద కృష్ణా నది వద్దకు రావడం తో చుట్టు పక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. కొత్తగా బ్రిడ్జి నిర్మాణం జరుగుతుందని తెలిసి ఆయా గ్రామాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మంత్రి గారిని కలిసిన ప్రతీ ఒక్కరూ సంతోషం తో ధన్యవాదాలు తెలుపుతున్నారు. ఇన్ని ఏండ్లలో వంతెన గురించి ఎవరూ పట్టించుకోలేదని, ఇప్పుడు కల సాకారం అవుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు అక్కడి ప్రజలు.

# ఫిబ్రవరి 12న జరుగు
# దేశవాప్త సమ్మెను జయప్రదం చేయండి
## సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాస్



**నాగర్‌కర్నూల్, జనవరి 20 (నిజాయితి) :** కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 12వ తేదీ దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి 12 సంవత్సరాల పాలనలో కార్పొరేట్ సంస్థలకు 16 లక్షల కోట్ల రాయితీలు కట్టబెట్టిందని విమర్శించారు పారిశ్రామికవేత్తలకు ఊడిగం చేసే విధంగా ఆయన అన్నారు కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వకుండా తక్కువ వేతనాలతో కార్మికులను శ్రమదోపిడిని గురి చేస్తున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు మారిన చట్టాల ఫలితంగా కార్మికులకు సమ్మె చేసే హక్కు గాని యూనియన్ పెట్టుకుని హక్కుగానే కనీస వేతనం అడిగే హక్కు గాని ఉద్యోగ భద్రత గానీ లేకుండా పోయే ప్రమాదం ఉందని అందుకనే మారిన లేబర్ కోడ్స్ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పునరుద్ధరించాలని వీరాంజీ బిల్లును వెంటనే రద్దు చేయాలని జాతీయ విత్తన బిల్లును రద్దు చేయాలని విద్యుత్ సవరణ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన సందర్భంగా డిమాండ్ చేశారు ఈ సమస్యల పరిష్కారం కోసం ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా జరుగుతున్న సమ్మెలో జిల్లాలోని కార్మిక వర్గం పెద్దవత్తున సమ్మెలో పాల్గొని కేంద్ర ప్రభుత్వం విధానాలను తిప్పి కొట్టాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ జిల్లా ఉపాధ్యక్షుడు రామకృష్ణ సహాయ కార్యదర్శి రాములు కృష్ణయ్య వెంకట స్వామి బాలస్వామి తదితరులు పాల్గొన్నారు

# శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి
# ఆత్మార్పణ దినోత్సవం



**నాగర్‌కర్నూల్, జనవరి 20 (నిజాయితి) :** ఈరోజు అమ్మవారి యొక్క ఆత్మార్పణపవిత్ర మహోత్సవ సందర్భంగా అమ్మ వారి ఆలయంలో ఉదయం మూలవిరాట్ కి ఆలయ అర్చకులచే అభిషేక కార్యక్రమం పూర్తి అయినది
ఉత్సవ విగ్రహాన్ని భక్తులందరూ చేత అభిషేక కార్యక్రమం నిర్వహించబడుతున్నది ఈ యొక్క అభి షేక కార్యక్రమంలో ఆర్యవైశ్యులందరూ పాల్గొనాల్సిందిగా కోరుచున్నాము సామూహిక కుంకుమార్చన నీరాజనం కార్యక్రమాలు ఉంటాయి సాయంత్రం 5 గంటల వరకు భక్తులందరూ ఆలయానికి చేరుకోవాలి అమ్మవారి యొక్క దివ్య చరిత పారాయణం లలితా సహస్రనామ పారాయణ పూర్వక విశేష తులసి అర్చన శాంత హారతి కార్యక్రమాలు నిర్వహించారు పల్లకి సేవ డో లోత్ససేవలు ఉంటాయి కాబట్టి భక్తులందరూ పాల్గొని అమ్మవారి అనుగ్రహానికి పాత్రులు కాగలరు సాయంత్రము తమ ఇండ్ల నుంచి తులసి పత్రి దద్యోదనం నివేదన చేసుకుని వచ్చేవారు తీసుకొని రావాలి మంగళహారతులు ఏర్పాటు చేసుకోవాలి

# సిపిఐ గద్వాల జిల్లా నుంచి ఖమ్మం లో సజరిగిన సిపిఐ శతాబ్ది ఉత్సవల ర్యాలీ భారీ బహిరంగ సభలో పెద్ద ఎత్తున పాల్గొన్న గద్వాల జిల్లా సిపిఐ నాయకులు కార్యకర్తలు




## మన్ననూర్ గిరిజన బాలికల వసతి గృహంలో
# సౌకర్యాల పరిశీలన
## గిరిజన బాలికల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి
## నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్




**మన్ననూర్, జనవరి 20 (నిజాయితి) :** మంగళవారం నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని అమ్రాబాద్ మండలం మన్ననూర్ గ్రామంలో ని గిరిజన సంక్షేమ బాలికల వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.
ఈ సందర్భంగా వసతి గృహంలో విద్యార్థినులకు అందుతున్న సౌకర్యాలను సమగ్రంగా అందుతున్నాయా లేవా అని కలెక్టర్ పరిశీలించారు.
వసతి గృహంలో నివసిస్తున్న విద్యార్థినులతో జిల్లా కలెక్టర్ నేరుగా మాట్లాడి వారి చదువు, ఆరోగ్య పరిస్థితులు, భోజనం నాణ్యత, వసతి సదుపాయాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. భోజనం సమయానికి అందుతోందా, రోజువారి డిపార్ట్మెంట్ మెనూ ప్రకారం పౌష్టికాహారం అందుతున్నదా అనే విషయాలను విద్యార్థినుల ద్వారా తెలుసుకున్నారు. అనంతరం వంటగది, భోజనశాల, పడక గదులు, మరుగుదొడ్లు, తాగునీటి సదుపాయం తదితరాలను పరిశీలించారు. వసతి గృహ పరిసరాలు శుభ్రంగా ఉంచాలని, పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశించారు.
వంటగదిలో పరిశుభ్రత పాటిస్తూ నాణ్యమైన ఆహారం తయారు చేయాలని సూచించారు. విద్యార్థినుల ఆరోగ్యంపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని, అవసరమైనప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. హాజరు పుస్తకాలు, స్టాక్ రిజిస్టర్లు, ఇతర రికార్డులను క్రమబద్ధంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.
గిరిజన విద్యార్థినులకు ప్రభుత్వం కల్పిస్తున్న



సౌకర్యాలు పూర్తిస్థాయిలో అందేలా చర్యలు తీసుకోవాలని, ఏవైనా సమస్యలు లేదా లోపాలు ఉంటే వెంటనే జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ స్పష్టం చేశారు. విద్యార్థినుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తెలిపారు.
జిల్లా కలెక్టర్ వెంట జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫిరంగి, వసతి గృహ అధికారులు తదితరులు ఉన్నారు.

# గవర్నర్ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులపై సమీక్ష



**మన్ననూర్, జనవరి 20 (నిజాయితి) :** నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం పరిధిలోని మన్ననూర్ ఐటిడిఏ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, అటవీ శాఖ అధికారి రేవంత్ చంద్ర తో కలిసి చెంచు పెంటలలో అభివృద్ధి కోసం రాష్ట్ర గవర్నర్ విడుదల చేసిన నిధులతో ప్రారంభించిన పనులపై సంబంధిత శాఖల అధికారులతో మంగళవారం ఐటిడిఏ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా చెంచుపెంటల్లో ప్రారంభించిన పనులు ఇంకా పూర్తి కాకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటివరకు కేవలం 60 శాతం పని పూర్తి కావడంపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు ఈ నెలాఖరులోగా పనులు పూర్తి కాకుంటే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.
చెంచు పెంటలలో చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాల పై సంబంధిత శాఖల అధికారులతో పనుల వారీగా సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం చెంచుల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. చెంచుపెంటలలో ప్రతి ఇంటికి సోలార్ విద్యుత్ సౌకర్యం, కల్పించాలన్నారు.ఆయా చెంచుపెంటల్లో త్రాగునీటి వసతిని పూర్తిస్థాయిలో నిర్మూలించే విధంగా మంచినీటి బావులను వెంటనే ఏర్పాటు చేయాలని, అదేవిధంగా చెంచులకు స్కిల్ డెవలప్మెంట్పై శిక్షణా తరగతులు నిర్వహించి వారికి వృత్తి నైపుణ్య అభివృద్ధి చిందేల ఆర్థికంగా బలపడేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పనులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు చెప్పవని కలెక్టర్ హెచ్చరించారు.
ఈ సమీక్ష సమావేశంలో గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫిరంగి, ఐటీడీఏ మేనేజర్ జాఫర్, మిషన్ భగీరథ ఈ ఈ, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు



## ఎంజాయ్మెంట్ సర్వే చేసేందుకు

# సన్నద్ధం కావాలి

### సి.సి.ఎల్.ఎ ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్ కుమార్



**గద్వాల, జనవరి 20 (నిజాయితీ) :** భుదార్ సర్వే ద్వారా పకడ్బందీగా ఎంజాయ్మెంట్ సర్వే చేసేందుకు సన్నద్ధం కావాలని సి.సి.ఎల్. ఎ ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్ కుమార్ సూచించారు. మంగళవారం జిల్లా కలెక్టర్లతో భుదార్ సర్వే, రోవర్ పరికరం, లైసెన్స్ పొందిన సర్వేయర్ల మండలాల కేటాయింపు పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ భారతి చట్టం ప్రకారం భుదార్ చేసేందుకు పైలెట్ ప్రాజెక్టు కింద ప్రతి జిల్లా నుండి 70 గ్రామాలను ఎంపిక చేసి అందులో ఎంజాయ్మెంట్ సర్వే చేయాల్సి ఉందని, అంతకంటే ముందుగా అసలు మ్యాపింగ్ లేని రాష్ట్రంలోని 373 గ్రామాల్లో ముందుగా సర్వే చేసేందుకు సన్నద్ధం కావాలన్నారు. ఖచ్చితత్వం తో కూడిన సర్వే చేసేందుకు ఇప్పటికే కొన్ని రోవర్ పరికరాలను జిల్లాలకు కేటాయించడం జరిగిందని వాటిపై సర్వేయర్లకు పూర్తి శిక్షణ ఇవ్వాలన్నారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ వనపర్తి జిల్లాలోని 15 మండలాల్లోని 70 గ్రామాల్లో ఎంజైమెంట్ సర్వే నిర్వహించేందుకు ఇప్పటి వరకు 3 రోవర్స్ యంత్రాలను పంపడం జరిగిందనీ వాటిపై సర్వేయర్లకు శిక్షణ సైతం ఇవ్వడం జరిగిందన్నారు. మ్యాపింగ్ లేని 373 గ్రామాల జాబితాలో వనపర్తి జిల్లా లేనందున పైలెట్ ప్రాజెక్ట్ గా చేపట్టే 70 గ్రామాల్లో ఎంజాయ్మెంట్ సర్వే ప్రభుత్వ ఆదేశాల మేరకు షెడ్యూల్ వచ్చినపుడు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎ.డి.సర్వే ల్యాండ్ పి. శ్రీనివాస్, ఎస్.డి.యం శిల్ప, సి సెక్షన్ సూపరింటెండెంట్ మదన్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞాన సరస్వతి దేవాలయంలో వైభవంగా

# గోవృషభ కళ్యాణం

### అమ్మవారికి అభిషేకాలు, నవగ్రహ హోమం, పల్లకి సేవ



నవగ్రహ పూజ చేస్తున్న వరలక్ష్మి పాండురంగయ్య గారు



**నాగర్‌కర్నూల్, జనవరి 20 (నిజాయితీ) :** శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయ 15వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండవ రోజు మంగళవారం నాడు దేవాలయంలో గోవు,వృషభ కళ్యాణం వేదమూర్తులైన బ్రాహ్మణులచే శాస్త్రోక్తంగా నిర్వహించినట్లు దేవాలయ చైర్మన్ ఆకారపు విశ్వనాథం తెలిపారు.ఆలయ ప్రధాన అర్చకులు పి.నవీన్ కుమార్ వేద అర్చకులు,ప్రవీణా చార్యులు,గోపాలాచార్యులు నాగర్ కర్నూల్ పట్టణానికి చెందిన మిడిదొడ్డి పాండురంగయ్య,వరలక్ష్మి దంపతులచే గోవృషభ కళ్యాణాన్ని వేదమంత్ర చరణాల మధ్యనిర్వహించారు. సర్వ దేవత రూపం గోవు అని, గోవృషభ కళ్యాణం చేయడంతో పాడిపంటలు,భోగభాగ్యాలు, అష్టైశ్వర్యాలు,సర్వ కార్యసిద్ధి ప్రాప్తి లభిస్తుందని అన్నారు. కళ్యాణంలోపాల్గొన్న, చూచిన విశేష పుణ్య ఫలితం భక్తులకు దక్కుతుందని అన్నారు.తెల్లవారుజామున అమ్మవారికి విశేష ద్రవ్యాలతో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు.గణపతి పూజ,నవగ్రహ పూజలతో




పాటు ప్రత్యేకంగా నవగ్రహ హోమాన్ని నిర్వహించారు. జన్మనిత్యా,గోచారరీత్యా గ్రహాలు శాంతించి విశేష ఫలితం పొందుటకు నవగ్రహ హోమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.జ్ఞానసరస్వతి పారాయణ కమిటీ సభ్యులచే లలితా సహస్ర పారాయణ పఠనం,మణిద్వీప వర్ణన, లింగాష్టకం భక్తులు సామూహికంగా పఠనం చేశారు.ఆలయ ఆవరణలో అమ్మవారికి పల్లకి సేవను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నప్రసాదం సామూహికంగా పంపిణీ చేశారు.శ్రీశైలం వెళ్తున్న శివదీక్ష స్వాములకు ప్రత్యేకంగా అన్న ప్రసాదాన్ని పంపిణీ చేశారు.బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో భాగంగా 3వ రోజు బుధవారం నాడు గాయత్రి హోమం,వివిధ పాఠశాలల విద్యార్థులచే అమ్మవారికి సామూహిక అభిషేకాలు,చిన్నారులకు అక్షరాభ్యాసం,అన్నప్రాస కార్యక్రమాలు ఉన్నాయని అన్నారు. ఈకార్యక్రమంలో దేవాలయ ప్రధానకార్యదర్శి ఎలిమే ఈశ్వరయ్య,కమిటీ సభ్యులు దొడ్ల ఇందుమతి, బాలస్వామి,మిడిదొడ్డి శివశంకర్,లగిశెట్టి వరలక్ష్మి,సోమశిల శారదమ్మ,రవికుమార్, భూపాల్ రెడ్డి,అలంపల్లి శివకుమార్,జటప్రోలు నవీన్ కుమార్,వివిధ ప్రాంతాల నుండి వచ్చినా భక్తులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### అఖిల భారత మహిళ సంఘం 14వ జాతీయ మహాసభలను జయప్రదం చెయండి

# ఐద్వా అఖిల భారత మహాసభలు

### జనవరి 25-28 వరకు

### ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందికొండ గీత



**నాగర్‌కర్నూల్. జనవరి 20 (నిజాయితీ) :** అఖిలభారత మహిళా సంఘం జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందికొండ గీత అన్నారు మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో వాల్ పోస్టర్ ను విడుదల చేశారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అఖిల భారత మహిళా సంఘం 14వ జాతీయ మాసభలో ఈనెల 25 నుంచి 28 వరకు ఆర్టీసీ క్రాస్ రోడ్ లోని ఆర్టీసీ కళ్యాణమండపంలో నిర్వహిస్తున్నారు. ఈ మహాసభల సందర్భంగా 25వ తేదీన ఆర్టీసీ బస్సు భవన్ గ్రౌండ్ లో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నారు. ఈ యొక్క బహిరంగ సభకు ఐద్వా జాతీయ ప్యాట్రన్ , మాజీ ఎంపీ బృందా కారత్ , అఖిల భారత మహిళా సంఘం జాతీయ అధ్యక్షురాలు పి కె శ్రీమతి , ప్రధాన కార్యదర్శి మరియం ధావలే జాతీయ నాయకులు సుభాషిణి అలీ , పుణ్యవతి హాజరవుతున్నారు . ఈ మహాసభల్లో దేశవ్యాప్తంగా మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు పైన చర్చించి ఆ యొక్క సమస్యలను పరిష్కరించడం కోసం భవిష్యత్తు కార్యాచరణ ఈ యొక్క మహాసభల్లో రూపుదిద్దుకోబోతోంది . మహిళల పైన జరుగుతున్న హత్యలు అత్యాచారాలు అరికట్టడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైపల్యం చెందుతున్నాయని ఆమె అన్నారు దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం భారతమాత బిడ్డలమని చెప్పుకుంటూ బిజెపి కేంద్ర మంత్రులతో మొదలు పెట్టుకుంటే అనేకమంది ప్రజాప్రతినిధులు మహిళలను వేధింపులకు గురి చేస్తున్నారని ఆమె విమర్శించారు మహిళా సమస్యల పరిష్కారం కోసం ఈ మహాసభలు వేదిక కాబోతున్నాయని ఆమె తెలిపారు కావున ఈ యొక్క జాతీయ మహాసభలకు మహిళలందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు అన్నారు.

ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాలు అంజనమ్మ నవనీత స్వాతి శ్రీదేవి ధనలక్ష్మి షేక్ బాను సుభద్ర సుజాత రజిత తదితరులు పాల్గొన్నారు

### విజయవంతమైన

# ఆరోగ్య మహిళా ప్రత్యేక వైద్య శిబిరం

### 59 మందికి గర్భస్థ సమస్యలు,

### 131 మంది గర్భిణీలకు ప్రత్యేక పరీక్షలు...



**నాగర్‌కర్నూల్, జనవరి 20 (నిజాయితీ) :** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో మంగళవారం నాడు నిర్వహించిన ఆరోగ్య మహిళా ప్రత్యేక ఆరోగ్య, వైద్య శిబిరం విజయవంత మైనట్లు డిప్యూటీ సూపర్డెంట్ డాక్టర్ వి.శేఖర్ తెలిపారు.ఆయన మాట్లాడుతూ ప్రతి మహిళ జీవితకాలం ఆరోగ్యంగా ఉండుటకు ముందస్తుగా వారి సాధారణ ఆరోగ్యం, గర్భాశయ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు.స్త్రీ వైద్య నిపుణులు ప్రొఫెసర్ డాక్టర్ నీలిమ, ప్రొఫెసర్ డాక్టర్ సుప్రియ వైద్య బృందం ఈరోజు వచ్చిన 190 మంది మహిళలకు ప్రత్యేకంగా పలు ఆరోగ్య, వైద్య పరీక్షలు నిర్వహించారు.59 మందికి గర్భస్థ సమస్యలు ఉన్నట్లు గుర్తించారు.వీరికి ప్రత్యేకంగా మూత్ర రక్త పరీక్షల తో పాటు అల్ట్రా సౌండ్ స్కానింగ్, గర్భాశయపు క్యాన్సర్, మూత్ర,రక్త పరీక్షలు నిర్వహించారు.చికిత్స తో పాటు అందుబాటులోని మందులు ఆస్పత్రిలో ఉచితంగా అందజేశారు. ఆసుపత్రికి వచ్చిన ప్రతి గర్భిణీ ఆరోగ్యంగా ఉండేటట్లు ప్రత్యేకంగా స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ సౌమ్య, డాక్టర్ శ్రీవాణి, డాక్టర్ శృతి, డాక్టర్ శ్రావణి, డాక్టర్ కావ్య డాక్టర్ సుదీప్తి, డాక్టర్ మని, డాక్టర్ శిరీష వారిని పరీక్షించి పలు సూచనలు, చికిత్సలు అందించారు. ప్రతి గర్భిణీ సుఖ ప్రసావం పొందే విధంగా చర్యలు తీసుకున్నారు.గర్భస్థ సమయంలో,ప్రసవ సమయంలో,ప్రసవానంతరం ఆరోగ్య జీవితం ఉండేందుకు ప్రత్యేకంగా కౌన్సిలింగ్ ఇచ్చారు. గర్భస్థ సమయంలో 102 అంబులెన్స్ ప్రతి గర్భిణీ వినియోగించుకోవాలని సూచించారు.పురిటి నొప్పులు వచ్చినప్పుడు, ఫిట్స్, బిపి, ఇతర ఆరోగ్య అత్యవసర సమయంలో రవాణాకు గర్భిణీలు తప్పనిసరిగా 108 అంబులెన్స్ సేవలు ఉచితంగా వినియోగించుకోవాలని ప్రత్యేకంగా సూచించారు. ప్రతి గర్భిణీ హెల్ప్ డెస్క్ సేవలు వినియోగించు కోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నర్సింగ్ సూపర్డెంట్ మంజుల, హెడ్ నర్స్ పద్మ,నర్సింగ్ అధికారులు ఎం.ఆనంద్, లలిత,రజిత,పద్మ, చిన్న చిన్నమ్మ, సుబేదా, పద్మావతి,రేణుక హెల్ప్ డెస్క్ ఇంచార్జ్ టి. యాదగిరి,సుజాత, అనితా, జ్యోతి, విజయలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజన్ ఫోరం క్యాలెండర్ ఆవిష్కరణ

**మహబూబ్‌నగర్ బ్యూరో. జనవరి 20 (నిజాయితీ) :**
సీనియర్ సిటిజన్ ఫోరం క్యాలెండర్ ఆవిష్కరణ
మహబూబ్నగర్ బ్యూరో : సీనియర్ సిటిజన్స్ ఫోరం జడ్చర్ల శాఖకు సంబంధించిన 2026 క్యాలెండర్ ను జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నయీముద్దీన్ ,ఉపాధ్యక్షులు బాదేపల్లి శంకర్ బాబు ,కార్యదర్శి మిర్యాల వేణుగోపాల్, బుచ్చిరెడ్డి ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు, సలహాదారులు అయిన బాద్మి శివకుమార్, కాట్రపల్లి లక్ష్మయ్య , సత్యనారాయణ రెడ్డి, ఆలంపల్లి మనోహర్ , ముట్పూరు



రవీందర్, మంచన విట్టలయ్య, చిరంజీవి ,పురుషోత్తం చలపతి ,బాలస్వామి , నరసింహులు గౌడ్ ,కాలారు జనార్దన్, సీనియర్ సిటిజన్ సభ్యులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఉచిత ఉపకరణాల కొరకు దరఖాస్తుల ఆహ్వానం

**గద్వాల, జనవరి 20 (నిజాయితీ) :** జిల్లాలోని దివ్యాంగులకు ఉచితంగా ఉపకరణాలు కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్, మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎంసిఆర్ చప్పల్స్, స్మార్ట్ కేన్స్, వాకింగ్ స్టిక్స్, క్రచెస్, హియరింగ్ ఎయిడ్లు, వీల్ చైర్లు,మొబైల్ బిజినెస్ బ్యాటరీ ట్రైసైకిల్స్, ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు ట్యాబ్లు,డిగ్రీ చదువుతున్న విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు ఉచితంగా అందజేయనున్నట్లు తెలిపారు. మొబైల్ బిజినెస్ బ్యాటరీ ట్రైసైకిల్స్ కోసం రూ.100 బాండ్ పేపర్‌పై నిరుద్యోగ ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా ఉండాలని పేర్కొన్నారు.అర్హులైన దివ్యాంగులు ఈ నెల 20వ తేదీ నుండి 30వ తేదీ వరకు https://obmms.cgg.gov.in సైట్‌లో అవసరమైన ధ్రువీకరణ పత్రాలతో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసిన అప్లికేషన్ ఫామ్, సదరం సర్టిఫికేట్,ఆధార్ కార్డు,విద్యా ధ్రువీకరణ పత్రాలు,ప్రస్తుత సంవత్సరానికి సంబంధించిన ఆదాయ ధ్రువీకరణ పత్రం,తెల్ల రేషన్ కార్డు తదితర పత్రాలను జోగులాంబ గద్వాల జిల్లాలోని ఐడీఓసీ కలెక్టరేట్‌లో ఉన్న మహిళా, శిశు,దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ, రూమ్ నంబర్ జి -33లో జనవరి 31లోపు సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన మరిన్ని వివరాల కోసం 7799866325 నంబర్‌ను సంప్రదించాలని అన్నారు.

బుధవారం
జనవరి 21, 2026
TGTEL/25/A3750 ... నిజమే ...
నిజాయితి
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక



# పెండింగ్ చలాన్లపై హైకోర్టు బిగ్ రిలీఫ్.. ట్రాఫిక్ పోలీసులకు షాక్!

**హైదరాబాద్, జనవరి 20 (నిజాయితి) :**
తెలంగాణ రాష్ట్రంలో ట్రాఫిక్ నిబంధనలు పాటించని వాహనదారులపైన కఠిన చర్యలు తీసుకోమని ట్రాఫిక్ నిబంధనలను కఠినతరం చేస్తూ చలాన్ల చెల్లింపులో రాయితీలు ఉండవని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేసిన విషయం తెలిసిందే. అంతేకాదు ట్రాఫిక్ ఈ చలాన్ లను ఆటో డెబిట్ చేసే ప్రతిపాదనను కూడా సీఎం రేవంత్ రెడ్డి చేయడం రాష్ట్రవ్యాప్తంగా ప్రజల నుంచి విమర్శలకు కారణమైంది.

వాహనదారులకు భారీ ఊరట కల్పించిన హైకోర్టు ఇదే సమయంలో తాజాగా వాహనదారులకు రాష్ట్ర హైకోర్టు భారీ ఊరట కల్పించింది. పెండింగ్ చలాన్ల వసూలు విషయంలో కీలక తీర్పును వెల్లడించింది. న్యాయవాది విజయ్ గోపాల్ దాఖలు చేసిన పిటిషన్ పైన విచారణ జరిపిన హైకోర్టు ధర్మాసనం ఈ కీలక ఆదేశాలను జారీ చేసింది. రోడ్లపైన పోలీసులు బలవంతపు చలాన్ల వసూళ్లను చేయరాదని, వాహనాల కీలు లాక్కోవడాన్ని హైకోర్టు నిషేధించింది.

ట్రాఫిక్ పోలీసుల చలాన్ల వసూళ్ళపై ఫిర్యాదులతో హైకోర్టు కీలక తీర్పు బకాయిలను కచ్చితంగా చట్టపరమైన పద్ధతిలోనే వసూలు చేసుకోవాలని స్పష్టం చేసింది. చలాన్ల పేరుతో ట్రాఫిక్ పోలీసులు వాహనదారులను ఇబ్బందులకు గురి



చేస్తున్న క్రమంలో వారిపై వస్తున్న ఫిర్యాదుల నేపథ్యంలో న్యాయస్థానం కీలక ఆదేశాలను ఇచ్చింది. ట్రాఫిక్ పోలీసులు తనిఖీలు చేపట్టిన సమయంలో బలవంతంగా చలాన్లు వసూలు చేయడం, వాహనాల కీలను లాక్కోవడం, వాహనాలను అక్కడే నిలిపి ట్రాఫిక్ ఆటంకం కలిగించడం వంటి వాటిపైన ఫిర్యాదులతో హైకోర్టు ఈ కీలకతీర్పును ఇచ్చింది. బలవంతంగా వసూళ్లు చేయరాదన్న హైకోర్టు బలవంతంగా చలాన్లు వసూలు చేయకూడదని పేర్కొంది. రోడ్లపైన ట్రాఫిక్ నిలిపి ట్రాఫిక్ అంతరాయం కలిగించకూడదని వెల్లడించింది. పోలీసుల విధులు నిబంధనలను పర్యవేక్షించడమేనని, వసూళ్ల కోసం వాహనదారులను వేధించడం చట్ట విరుద్ధమని కోర్టు ఈ సందర్భంగా స్పష్టం చేసింది. వాహనదారులు స్వచ్ఛందంగా ముందుకు వస్తేనే చలాన్లు తీసుకోవాలని, బలవంతంగా చెల్లించేలా చేయకూడదని హైకోర్టు స్పష్టం చేసింది.

కోర్టు నుండి నోటీసులు పంపాలని సూచించిన కోర్టు ట్రాఫిక్ పోలీసులు పెండింగ్ చలాన్ల వసూళ్లకు చట్టబద్ధమైన ప్రక్రియను అనుసరించాలి కానీ, బలవంతపు వసూళు చేయడం మంచిది కాదని పేర్కొంది. చట్టబద్ధంగా కోర్టు నుంచి నోటీసులు పంపాలని ఆదేశించింది. నేరుగా రోడ్ల పైన వసూళ్లు చేయడం సరికాదని హైకోర్టు ధర్మాసనం పేర్కొంది

# మనల్ని ఎవడ్రా ఆపేది.. కట్ చేస్తే 261 లిక్కర్ బాటిళ్లు సీజ్

**హైదరాబాద్, జనవరి 20 (నిజాయితి) :**
సంక్రాంతి సందడి వేళ ఎలాంటి ఇబ్బంది రాకూడదని భావించిన నిర్వాహకులు... అతిథులకు ఘనంగా విందు ఏర్పాటు చేశారు. భారీగా మద్యం బాటిళ్లు తెప్పించి, ముందస్తుగా పోలీసుల నుంచి అనుమతులు కూడా తీసుకున్నారు. ఇక కార్యక్రమం సాఫీగా సాగుతుందని అందరూ భావించిన క్షణంలోనే ఎక్సైజ్ అధికారుల దాడి జరగడంతో ఫంక్షన్ ఒక్కసారిగా ఉలిక్కిపడింది. తెచ్చుకున్న మద్యం మొత్తం స్వాధీనం కాగా, నిర్వాహకులపై కేసులు నమోదు కావడంతో ఈ ఘటన నగరంలో చర్చనీయాంశంగా మారింది.

ఈ ఘటన సికింద్రాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని సిక్కు విలేజ్‌లో ఉన్న ఇంపీరియల్ గార్డెన్‌లో చోటుచేసుకుంది. సోమవారం రాత్రి అక్కడ నిర్వహించిన ప్రైవేట్ ఫంక్షన్‌కు పెద్ద సంఖ్యలో అతిథులు హాజరయ్యారు. వారికి మద్యం విందు ఏర్పాటు చేసిన నిర్వాహకులు, ఈవెంట్ నిర్వహణకు అవసరమైన అనుమతులు ముందుగానే పొందినట్లు తెలిపారు. అయితే ఫంక్షన్‌లో వినియోగిస్తున్న మద్యం తెలంగాణకు చెందిందా అనే అంశంపై ఎక్సైజ్ అధికారులకు అనుమానం రావడంతో రైడ్ కు సిద్ధమయ్యారు.

ఫంక్షన్‌లో వినియోగించిన మద్యం తెలంగాణది కాదని నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్‌గా గుర్తించారు. ఎయిర్‌పోర్ట్ డ్యూటీ ఫ్రీ షాపులు, గోవా నుంచి తక్కువ ధరకు తెచ్చిన మద్యాన్ని ఫంక్షన్‌లో సప్లై చేసినట్లు అధికారులు నిర్ధారించారు. ఈ నేపథ్యంలో సికింద్రాబాద్ ఎక్సైజ్ సీఐ జగన్మోహన్ రెడ్డి తన సిబ్బందితో కలిసి ఫంక్షన్ ప్రాంగణంపై దాడి నిర్వహించారు. ఈ దాడుల్లో మొత్తం 261 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. అందులో ఎయిర్‌పోర్ట్ నుంచి తెచ్చిన డ్యూటీ ఫ్రీ మద్యం, గోవా నుంచి తరలించిన మద్యం ఎక్కువగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఆశ్చర్యకరంగా, స్వాధీనం చేసిన మద్యాల్లో కేవలం రెండు బాటిళ్లే తెలంగాణకు చెందినవిగా గుర్తించారు. పట్టుకున్న మద్యం విలువను సుమారు రూ. 8.15 లక్షలుగా అంచనా వేశారు.



# అంకిరోనిపల్లిలో యశోద హాస్పిటల్ హెల్త్ క్యాంపు ప్రారంభం

**అచ్చంపేట, జనవరి 20 (నిజాయితి) :**

నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం అంకిరోనిపల్లి గ్రామంలో మంగళ వారం రోజు యశోద హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన హెల్త్ క్యాంపును బీజేపీ నేత,మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ప్రారంభించారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ ప్రజలకు అనారోగ్యకరమైన సమస్యలు ఎప్పుడు వచ్చిన ఆసుపత్రులకు వెళ్లి చూయించుకోవాలని అలా లేని పక్షంలో ఎక్కువ ఇబ్బందులకు గురి కావాల్సి వస్తుందని అందుకే ప్రజలకు అందుబాటులో ఉండి కార్పొరేట్ ఆసుపత్రుల సహకారంతో సేవా భావం తో ఇలాంటి మెడికల్ క్యాంపులను నిర్వహిస్తున్నామని ఈ క్యాంపులలో వైద్యులు చెప్పే సూచనలను తూచా తప్పకుండా



పాటించి జాగ్రత్తలు తీసుకొని అనారోగ్య పరిస్థితుల నుంచి గట్టెక్కాలని దీనికి తోడుగా వ్యక్తిగత పరిశుభ్రత కూడా చాలా ముఖ్యమని ఆయన సూచించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కల్పన సతీష్, మంగ్య నాయక్, బీజేపీ సీనియర్ నేత మధునాగుల మహేందర్, శంకర్ మాదిగ, రామోజీ, పత్య నాయక్, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అలాగే మాజీ సర్పంచులు, ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

ఈ హెల్త్ క్యాంపు ద్వారా గ్రామ ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు, ఆరోగ్య సలహాలు జాగ్రత్త లు అందించినట్లు నిర్వాహకులు తెలిపారు.

# దక్షిణ భారత సోషలిస్టు సమావేశం: డీలిమిటేషన్, ఓటర్ల జాబితా సవరణపై కీలక చర్చ

**అచ్చంపేట, జనవరి 20 (నిజాయితి) :**
బెంగళూరు,సెంటర్ ఫర్ సోషలిస్ట్ స్టడీస్ ఆధ్వర్యంలో బెంగళూరులో మంగళ వారం రోజు నిర్వహించిన దక్షిణ భారత సోషలిస్టు సమావేశంలో దక్షిణ తెలంగాణకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, అచ్చంపేట,ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కర్ణాటక ముఖ్యమంత్రి శ్రీ సిద్ధరామయ్యను మర్యాదపూర్వకంగా కలిశారు.

సమావేశంలో దేశ రాజకీయ పరిణామాలపై, ముఖ్యంగా నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) మరియు ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ూ×= స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది.

డీలిమిటేషన్‌పై ఆందోళన

జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన జరిగితే దక్షిణాది రాష్ట్రాలు తమ రాజకీయ ప్రాబల్యాన్ని కోల్పోయే ప్రమాదం ఉందని సమావేశంఅభిప్రాయపడింది.

ఉత్తరప్రదేశ్, బీహార్ వంటి జనసంఖ్య అధికంగా ఉన్న ఉత్తరాది రాష్ట్రాలకు లోక్‌సభలో సభ్యుల సంఖ్య గణనీయంగా



పెరిగే అవకాశం ఉండగా, ఉభయ తెలుగు రాష్ట్రాలు, కర్ణాటక, తమిళనాడులకు పెరిగే సీట్లు బహుస్వల్పంగానే ఉంటాయని నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. దీనివల్ల దక్షిణాది రాష్ట్రాలపై మరింత వివక్షత చూపే పరిస్థితి తలెత్తవచ్చని పేర్కొన్నారు.

ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణకు వ్యతిరేకత

దేశవ్యాప్తంగా చేపట్టనున్న లిఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కు దక్షిణాది రాష్ట్రాలు తీవ్ర స్థాయిలో వ్యతిరేకిస్తున్నట్లు సమావేశంలో స్పష్టం చేశారు.

తెలంగాణ రాష్ట్రంలో ఈ ప్రక్రియ ప్రారంభమవుతున్న నేపథ్యంలో, ఎన్నికల సంఘం దీనిని ఓటర్ల జాబితా 'ప్యూరిఫికేషన్'గా పేర్కొంటున్నప్పటికీ, ఎన్డీఏయేతర రాజకీయ పార్టీలు తగిన స్పష్టత లేకపోవడంపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి.

ఈ అంశాలన్నింటిపై దక్షిణాది రాష్ట్రాల ప్రయోజనాలను కాపాడేలా సమిష్టి పోరాటం అవసరమని సమావేశంలో నిర్ణయించారు.

# ఐ జే యూ యూనియన్ జర్నలిస్టు పవన్ కుమార్‌కు పితృ వియోగం

## మధురానగర్‌లో జర్నలిస్టు పవన్ కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నేతలు




**అచ్చంపేట, జనవరి 20 (నిజాయితి) :**
అచ్చంపేట, జనవరి 20,: నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ ఆదేశాల మేరకు, అచ్చంపేట పట్టణం మధురానగర్ కాలనీలో జర్న లిస్టు పవన్ తండ్రి కపిల వాయి స్వర్గీయ శ్రీ కృష్ణమాచార్యులు అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నేతలు మంగళ వారం రోజు వారి కుటుంబాన్ని పరామర్శించారు.

ఈ సందర్భంగా మాజీ ఎంపీ పీ. మద్దెల రామనాథం భౌతిక కాయం పై పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అలాగే సీనియర్ న్యాయవాదులు జీ.ప్రశాంత్ కుమార్, జి.బృందావన్ లు కూడా తమ ప్రగాఢ సంతాపాన్ని తెలుపుతూ నివాళులు అర్పించారు.అనంతరం కుటుంబ సభ్యుల ను మనోధైర్యం కల్పించారు. ఆయనతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కపిలవాయి పవన్ (విజయ్) కుమార్ పాల్గొన్నారు.

ఇదే కార్యక్రమంలో కర్నూలు జిల్లా జర్నలిస్టుల సంఘం కార్యవర్గ సభ్యుడు, ఐక్య జర్నలిస్టుల సంఘం (ఐజేయూ) సీనియర్ జర్నలిస్టుకు జరిగిన పితృవియోగంపై కూడా నేతలు సంతాపం తెలిపారు.

# టీడీపీ నేతల ఫైర్ దందాలు, దౌర్జన్యాలు వేణురెడ్డికే చెల్లు

**హిందూపురం(అనంతపురం):** హిందూపురం నియోజకవర్గంలో దందాలు, దౌర్జన్యాలు చేయడం వైసీపీ నాయకుడు వేణురెడ్డికే చెల్లుతుందని గతంలో నియోజకవర్గ పరిధిలో చూశారంటూ టీడీపీ( నాయకులు ఆరోపించారు. వైసీపీ పురం ఇన్‌చార్జి దీపిక భర్త వేణురెడ్డి మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ఎమ్మెల్యే, వ్యక్తిగత కార్యదర్శులు టీడీపీ నాయకులపై ఆరోపణలు చేశారు. సూగూరు చెరువుకు గండి కొట్టారన్నారు. దీనిపై తెలుగుదేశం పార్టీ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి వేణురెడ్డి మాటలను ఖండించారు.సూగూరు చెరువుకు గండికొట్టలేదని సూరప్పకుంటకు నీరు రావాలంటే మరువపక్కన కాలువ తీశారని అది అధికారుల సమక్షంలో జరిగిందన్నారు. గత ఐదేళ్ల వైసీపీ హయాంలో ఒక్క చెరువుకు చుక్కనీరు ఇవ్వని ఆ పార్టీ నాయకులు ఇలా మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. దీపిక ఇన్?చార్జి అయిన తరువాత వేణురెడ్డి పెన్నానదిని లూటీ చేసింది నిజం కాదా అని ప్రశ్నించారు. వంద టిప్పర్లు పెట్టి ఇసుకను కర్ణాటకకు తరలించింది ఎవరని నిలదీశారు.స్త్రఎమ్మెల్యేకాని, ఆయన వ్యక్తిగత కార్యదర్శులు కాని ఎక్కడైనా అవినీతికి పాల్పడుతున్నట్లు నిరూపిస్తే రాజకీయంగా దూరంగా ఉంటామని టీడీపీ నాయకులు అన్నారు. లేనిపోని ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోమన్నారు. తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రమేష్, టీడీపీ పట్టణాధ్యక్షుడు వెంకటేశ్?, నాయకులు, జిల్లా అధ్యక్షులు కొల్లకుంట శివశంకర్, మోదాశివ తదితరులు పాల్గొన్నారు.



# తదుపరి దర్యాప్తు అవసరముందా: వివేకా హత్య కేసులో సీబీఐని ప్రశ్నించిన సుప్రీం కోర్టు

**న్యూఢిల్లీ, జనవరి 20:** మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసువిచారణలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో ఎవరిని కస్టడీలోకి తీసుకుని ప్రశ్నించాలని అనుకుంటున్నారో చెబితే ఈ అంశాన్ని పరిగణలోకి తీసుకుంటామని సీబీఐకి సుప్రీం కోర్టు తెలిపింది. ఇదే అంశంపై విచారణను ఫిబ్రవరి 5కు వాయిదా వేసింది న్యాయస్థానం. వివేకా హత్య కేసులో తదుపరి దర్యాప్తుపై ట్రయల్ కోర్టు తీర్పును వివేకా కుమార్తె సునీతా రెడ్డి సుప్రీంలో సవాల్ చేశారు. సునీత పిటీషన్?పై జస్టిస్ ఎంఎం.సుందరేశ్ నేతృత్వంలోని ధర్మాసనం మంగళవారం విచారించింది.ముందుగా.. సునీత తరపున హాజరైన సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా వాదనలు వినిపించారు. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు ట్రయల్ కోర్టుకు వెళ్లామని.. అక్కడ తదుపరి దర్యాప్తు అవసరమని పిటిషన్?లో తాము పేర్కొన్న అంశాల్లో ఏ ఒక్కటీ ట్రయల్ కోర్టు పరిగణలోకి తీసుకోలేదన్నారు. అంతేకాకుండా పిటిషన్?లో పేర్కొనని అంశాలను పరిగణలోకి తీసుకుని పరిమితమైన మేరకే పాక్షికంగా దర్యాప్తునకు అనుమతి ఇచ్చారని.. అది న్యాయబద్ధం కాదని న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. వివేకా కేసును పాక్షికంగా దర్యాప్తునకు అనుమతించడమేంటి.. అని లూథ్రా ధర్మాసనం ముందుకు తీసుకెళ్లారు.ఈ సందర్భంగా.. జస్టిస్ ఎంఎం.సుందరేశ్ జోక్యం చేసుకుని.. వివేకా హత్య కేసులో తదుపరి విచారణ అవసరమని భావిస్తున్నారా? అని సీబీఐని ప్రశ్నించింది. ఏయే అంశాలపై తదుపరి విచారణ అవసరమో స్పష్టంగా చెప్పాలని సీబీఐని కోరింది. ఎవరిని కస్టడీలోకి తీసుకొని విచారించాలని అనుకుంటున్నారో కూడా చెబితే దాన్ని పరిగణలోకి తీసుకుంటామని ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ కేసులో ఇంకా ఎవరినైనా విచారించాల్సిన అవసరముందా అనేది ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్‌ను అడిగి చెప్పగలమని.. దీనికి రెండు వారాల సమయం కావాలని సీబీఐ తరఫున న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఈ క్రమంలో తదుపరి విచారణను ఫిబ్రవరి 5కు వాయిదా వేసింది సుప్రీం ధర్మాసనం.



# మహిళా కానిస్టేబుల్‌ను అభినందించిన హోంమంత్రి అనిత

**అమరావతి, జనవరి20:** మహిళా కానిస్టేబుల్ జయశాంతికి ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత అభినందనలు తెలిపారు. కాకినాడలోని కెనాల్ రోడ్డులో గత శనివారం భారీ ట్రాఫిక్ జామ్ అవ్వగా.. దానిని కానిస్టేబుల్ జయశాంతి క్లియర్ చేశారు. ఈ వ్యవహారంపై హోంమంత్రి అనిత స్పందిస్తూ.. ఆమెకు ఫోన్ చేసి అభినందనలు తెలిపారు.ప్రజలకు మరింత నమ్మకం..జయశాంతి లాంటి పోలీసుల వల్ల ప్రజలకు మరింత నమ్మకం పెరిగిందని మంత్రి అనిత తెలిపారు. జయశాంతి కుటుంబం యోగక్షేమాలను కూడా అడిగి తెలుసుకున్నారు అనిత. ఈ క్రమంలో తాను హోంమంత్రిని కలుస్తానని జయశాంతి చెప్పారు. త్వరలోనే కలుద్దామని హోం మంత్రి చెప్పారు. ఈ సంఘటన మహిళా పోలీసుల సాహసాన్ని, విధి నిర్వహణలో వారి పాత్రను ప్రదర్శించే ఒక మంచి ఉదాహరణగా నిలిచిందని పలువురు పేర్కొన్నారు.బిడ్డను చంకనెత్తుకుని.



కాకినాడలోని కెనాల్ రోడ్డులో శనివారం సాయంత్రం భారీగా ట్రాఫిక్ జామ్ నెలకొం ది. సామర్లకోట వద్ద ఓ లారీ సాంకేతిక సమస్య కారణంగా రైల్వే గేట్ సమీపంలో రోడ్డు మధ్యలో నిలిచిపోయింది. దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో సుమారు ఐదారు కిలోమీ టర్ల మేర వాహనాలు నిలిచిపో యాయి. ఈ సమయంలో ట్రాఫిక్?ను క్రమబద్ధీకరి ంచడానికి రంగంపేటకు చెందిన మహిళా కానిస్టేబుల్ జయశాంతి విధి నిర్వహణలో లేకపోయినా తన బిడ్డను చంకనెత్తుకుని ట్రాఫిక్?ను క్లియర్ చేశారు

# రికార్డ్ స్థాయి ఆదాయం చరిత్ర సృష్టించిన ఏపీఎస్ఆర్టీసీ

**అమరావతి, జనవరి 20:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(ఏపీఎస్ఆర్టీసీ) ఆదాయంలో రికార్డ్ సృష్టించింది. జనవరి 19న ఒక్క రోజులోనే రూ.27.68 కోట్ల ఆదాయం సాధించింది. ఆర్టీసీ చరిత్రలోనే అత్యధిక రోజువారీ ఆదాయ రికార్డ్‌ను నెలకొల్పింది. జనవరి 19న ఆర్టీసీ బస్సుల్లో అత్యధికంగా 50.6 లక్షల మంది ప్రయాణించారు.సంక్రాంతి సెలవులు ముగియడంతో ప్రజలంతా సొంతూళ్ల నుంచి తిరుగు పయనమయ్యారు. ఈ నేపథ్యంలో ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ప్రత్యేకంగా అదనపు బస్సులను ఏర్పాటు చేసింది ఆర్టీసీ. ఇలా రాష్ట్ర వ్యాప్తంగా వందలాది ప్రత్యేక బస్సులు నడిపి, ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు చేర్చింది. ఈ అసాధారణ విజయానికి కారణమైన డ్రైవర్లు, కండక్టర్లు, గ్యారేజీ సిబ్బంది, సూపర్వైజర్లు, అధికారులందరినీ ఏపీఎస్ఆర్టీసీ వైస్ ఛైర్మన్ ఽ మేనేజింగ్ డైరెక్టర్ ద్వారకా తిరుమల రావు ప్రత్యేకంగా అభినందించారు.కాగా.. సంక్రాంతి తిరుగు ప్రయాణంలో ప్రజలు ఎదుర్కొనే సమస్యలను ముందుగానే అంచనా వేసిన ఆర్టీసీ అధికారులు.. ప్రత్యేక ప్రణాళికలు రూపొందించారు. బస్సు షెడ్యూల్స్‌ను పెంచడం, అదనపు సిబ్బందిని ఏర్పాటు చేయడం, ఆన్‌లైన్ బుకింగ్‌లను సులభతరం చేయడం చర్యలతో ప్రయాణికులు సురక్షితంగా, సౌకర్యవంతంగా తమ గమ్యస్థానాలకు చేరుకున్నారు.



# సీఎస్ నేతృత్వంలో ఆర్టీఐ నూతన కమిషనర్ల ప్రమాణ స్వీకారం

**అమరావతి, జనవరి 20:** ఆంధ్రప్రదేశ్?లో ఆర్టీఐ నూతన కమిషనర్లను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ నేపథ్యంలో వారిచే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మంగళవారం ప్రమాణ స్వీకారం చేయించారు. తొలుత ఆర్టీఐ చీఫ్ కమిషనర్ వజ్జా శ్రీనివాస రావు ప్రమాణం చేశారు. అనంతరం.. పరవాడ సింహాచలం నాయుడు, వంటేరు రవిబాబు, గాజుల ఆదెన్న, శరత్ చంద్ర కళ్యాణ చక్రవర్తి వట్టికూటిలు పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సర్వీసెస్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్.ఎస్.రావత్, ఆర్టీఐ ఉన్నతాధికారులు, నూతన కమిషనర్ల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.రాష్ట్ర సమాచార హక్కు(ఆర్టీఐ) కమిషన్‌కు ఏపీ ప్రభుత్వం కొత్త సారథులను నియమిస్తూ.. ఆదివారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రధాన సమాచార కమిషనర్‌గా ప్రముఖ న్యాయవాది వజ్జా శ్రీనివాసరావును ఎంపిక చేసింది. అలాగే మరో నలుగురు వి.శరత్ చంద్ర కల్యాణ్ చక్రవర్తి, గాజుల ఆదెన్న(అనంతపురం), ఒంటేరు రవిబాబు(కడప), పరవాడ సింహాచలం నాయుడు (విశాఖపట్నం) సమాచార కమిషనర్లుగా నియమిస్తున్నట్టు ఆ ఉత్తర్వుల్లో పేర్కొంది. నూతనంగా నియమితులైన వారంతా న్యాయవాదులే. వీరంతా.. మూడేళ్లు లేదా వారికి 65 ఏళ్లు వచ్చే వరకు(ఏది ముందైతే అది) ఈ పదవిలో కొనసాగనున్నారు. ముఖ్యమంత్రి అధ్యక్షతన మంత్రులతో కూడిన సెలెక్షన్ కమిటీ చేసిన సిఫార్సులకు గవర్నర్ ఆమోదం తెలిపింది. దీంతో ఈ నియామకాలను ఖరారు చేస్తూ.. ప్రభుత్వం గెజిట్ విడుదల చేసింది. ఈ కమిషన్?లో ఇప్పటికే ముగ్గురు సభ్యులు ఉండగా.. తాజా నియామకంతో కమిషన్?లో సభ్యుల సంఖ్య పెరిగింది. ఈ నియామకాలతో సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తుల పరిష్కారం వేగవంతం అవుతుందని.. ప్రభుత్వ కార్యకలా పాల్లో పారదర్శకత మెరుగవుతుందని సర్వత్రా ఆశాభావం వ్యక్తమవుతోంది.




# గ్రేట్ గ్రీన్ వాల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్‌పై డిప్యూటీ సీఎం ఆదేశాలివే



**అమరావతి, జనవరి 20:** గ్రేట్ గ్రీన్ వాల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, 50 శాతం గ్రీన్ కవర్ ప్రాజెక్‌లపై సంబంధిత అధికారులతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మంగళవారం సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలోని గ్రేట్ గ్రీన్ వాల్ 2030 నాటికి రాష్ట్రంలోని 1,034 కి.మీ తీరప్రాంతంలో 5 కిలోమీటర్ల వెడల్పు గ్రీన్ బెల్ట్‌గా ఏర్పడి ప్రధాన పర్యావరణ ప్రాజెక్ట్‌గా రూపాంతరం చెందాలని పవన్ ఆదేశించారు. ఇది తుఫాన్?లు, సముద్ర మట్టం పెరుగుదల, కోత నుంచి రక్షించడానికి 'జీవన పర్యావరణ కవచం'ను ఏర్పరుస్తుందని ఆయన అన్నారు.ఈ నిర్ణయం అమలయితే.. జీవవైవిధ్యం, జీవనోపాధిని పెంచుతుందని ఆకాంక్షించారు. ఆఫ్రికన్ గ్రేట్ గ్రీన్ వాల్ చొరవ నుంచి ప్రేరణ పొందిందని.. మడ అడవులు, సరుగుడు, ఇతర ఉప్పునీటిని తట్టుకునే చెట్ల తోటలపై దృష్టి పెట్టాలని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. ఈ సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు బుడితి రాజశేఖర్, కృష్ణ బాబు సహా పంచాయతీరాజ్ అండ్ రూరల్ డెవలెప్మెంట్ ముఖ్యకార్యదర్శి శశిభూషణ్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# జగన్ సర్కార్ హయాంలో చంద్రబాబుపై నమోదైన కేసులు క్లోజ్ హైకోర్టు కీలక ఆదేశాలు

**అమరావతి, జనవరి 20:** జగన్ సర్కార్ హయాంలో చంద్రబాబుపై నమోదైన స్కిల్ డెవలప్‌మెంట్, ఫైబర్ నెట్ కేసుల్ని ఏసీబీ కోర్టులో కొట్టేసిన సం గతి తెలిసిందే. ఆ కేసులు ఎందుకు మూసేస్తున్నారో తెలియ జేయాలంటూ ప్రభుత్వాన్ని ఏపీ హైకోర్టు ఆదేశించింది. ఈ కేసులు కొట్టివేసే సమయంలో అభ్యంతరాలను కింది కోర్టు పరిగ ణనలోకి తీసుకోలేదంటూ ఏపీ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. వీటిని విచారణకు స్వీకరించిన హైకోర్టు.. కేసులు ఎందుకు మూసివేసారో, ఏ ఆధారాలపై ఉపసంహరణకు వెళ్లారో స్పష్టమైన వివరణ ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ కేసుల ఉపసంహరణ విషయంలో పూర్తి వివరాలు సమర్పి ంచాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ఈ కేసు తదుపరి విచారణ ఫిబ్రవరి 3కు వాయిదా వేసింది.చంద్రబాబుపై నమోదైన కేసుల్ని ఉపసంహరిస్తూ ఏసీబీ కోర్టులో సీఐడీ ఫైనల్ రిపోర్ట్ దాఖలు చేసింది. ఈ మేరకు ఆ ఫైనల్ రిపోర్ట్, కోర్టు జారీ చేసిన ఉత్తర్వులు తమకు ఇవ్వాలని రిటైర్డ్ రైల్వే ఉద్యోగి కొండలరావు ఏసీబీ కోర్టును ఆశ్రయించారు. అలాగే కేసులు ఉపసంహరణ విషయంలో థర్డ్ పార్టీ కాబట్టి తాము ఇవ్వలేమని ఏసీబీ కోర్టు తెలిపింది. అయితే చంద్రబాబు కేసుల ఉపసం హరణ విషయంలో ఏసీబీ కోర్టు కోర్టు ఉత్తర్వులపై కొండలరావు హైకోర్టును ఆశ్రయించారు. చంద్రబాబుపై నమోదైన కేసుల్ని విచారణ చేయడానికి ప్రజా ప్రతినిధుల ప్రత్యేక కోర్టు ఉందని.. కానీ ఏసీబీ కోర్టు హడావిడిగా కేసును మూసి వేసిందని పిటిషనర్ తరఫు లాయర్ వాదనలు వినిపించారు. సుప్రీం కోర్టు తీర్పుల ప్రకారం.. ప్రజా ప్రతినిధులపై కేసులపై విజయవాడలో ఉన్న ప్రత్యేక కోర్టు మాత్రమే ఉత్తర్వులు ఇవ్వాల న్నారు.'అయితే ఏసీబీ కోర్టు తమ పరిధి కాకపోయినా హడావుడిగా చంద్రబా బుపై కేసుల్ని ఉపసంహరిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. రిపోర్టు పెట్టిన వెంటనే మెజిస్ట్రేట్ దగ్గర సీఆర్పీసీ-164 వాంగ్మూలం ఇచ్చినప్పటికీ అవి పరిగణలోకి తీసుకోకుండా ఏసీబీ న్యాయ మూర్తి కేసును మూసివేశారు. ఏపీ సీఐడీ హడావుడిగా ఫైల్ చేసిన ఫైనల్ రిపోర్ట్‌ను ఏసీబీ కోర్టు అంగీకరించింది. గంటల వ్యవధిలోనే కేసులు మూసివేయడం చట్ట విరుద్ధం. అధికార ంలోకి రాగానే కేసులు మూసివేయడం సరికాదు' అంటూ వాదనలు వినిపించారు. అనంతరం ఏపీ హైకోర్టు కేసుల వివరా లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఏ సందర్భంలో కేసులు మూసివేసామో పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించింది.




# పాడి రైతులకు తీపికబురు రూ.288 ప్రీమియంతో రూ.30 వేలు బీమా

**అమరావతి, జనవరి 20:** మన దేశంలో వ్యవసాయ రంగం తర్వాత ఎక్కువ మంది ఆధారపడేది వ్యవసాయ ఆధారిత రంగాలపైనే. అందులో పాడిపశువుల పెంపకం ఒకటి. ఈ నేపథ్యంలో పాడి రైతుల కోసం ప్రభు త్వాలు అనేక కార్యక్రమాలు అమలు చేస్తుంటాయి. వారికి ఆర్థిక భరోసా అందించేందుకు కృషి చేస్తుంటాయి. అందులో భాగంగా ఏర్పాటు చేసిన పథకమే పశు బీమా పథకం. ఏపీ ప్రభుత్వం పాడి రైతుల కోసం పశు బీమా పథకాన్ని మళ్లీ తీసుకువచ్చింది. బడ్జెట్ విడుదల కావటంతో జిల్లాల్లో పశు బీమా సౌకర్యం కల్పిస్తున్నారు. పశు బీమా పథకం ద్వారా పశు పోషకులకు (పాడి రైతులు) లబ్ధి చేకూరనుంది. బీమా చేసిన పశువులు అనారోగ్య కారణాలతో మరణిస్తే.. ఆ రైతుకు బీమా కింద పరిహారం అందించనున్నారు.ఇందులో రైతులకు ఉన్న మరో ప్రయోజనం ఏమిటంటే.. బీమా ప్రీమియం మొత్తంలో 85 శాతం ప్రభుత్వమే చెల్లిస్తుంది. మిగతా 15 శాతం ప్రీమియం రైతు తన వాటాగా చెల్లించాల్సి ఉంటుంది. అందులోనూ మేలు జాతి పశువులకు ప్రీమియం ఒక రకంగా.. నాటు జాతులకు తక్కువ ప్రీమియం ఉంది.ఉదాహరణకు మేలు జాతి పశువులు ఉన్న రైతులు. తమ పశువులకు 288 రూపాయల ప్రీమియం చెల్లిస్తే.. 30 వేల రూపాయల వరకూ బీమా పొందవచ్చు. ఇక నాటు జాతి పశువుల విషయానికి వస్తే రూ.144 ప్రీమియం చెల్లిస్తే.. 15 వేల రూపాయల వరకూ బీమా సౌకర్యం కల్పిస్తారు.అలాగే మేకలు, గొర్రెలు, పందులకు అయితే రూ.6000 బీమా కల్పిస్తున్నారు. ఒక కుటుంబం పది పశువుల వరకూ బీమా తీసుకునే అవకాశం ఉంటుంది. ఒకసారి ప్రీమియం చెల్లిస్తే మూడేళ్ల పాటు బీమా వర్తిస్తుందని అధికారులు చెప్తున్నారు. అయితే ఎస్సీ, ఎస్టీ సామాజికవర్గాలకు చెంది.. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న పాడి రైతులే ఇందుకు అర్హులని వెల్లడించారు.

# ఏపీలో రైతులకు పండగే ఏకంగా రూ.23వేలు

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్‌లో సంక్రాంతి పండుగ తర్వాత మిరపకాయల ధర లు ఘాటెక్కాయి. గుంటూరు మిర్చియార్డులో 341, దేవనూ రు డీలక్స్ రకాలకుధర పెరిగింది. మిరపకాయల ధరలు పెరగ డానికి ప్రధాన కారణం సంక్రాంతి తర్వాత మార్కెట్?లో గిరాకీ పెరగడమే. ముఖ్యంగా కారం ఎక్కువగా ఉండే మిరపకాయలకు రైతులు మంచి ధరలు ఆశిస్తున్నారు. గత రెండు వారాలుగా మిరపపొడి తయారీకి ఉపయోగించే రకాలకు మార్కెట్?లో మంచి డిమాండ్ ఏర్పడింది. దీనితో దేవనూరు డీలక్స్ రకం ధర క్వింటాకు రూ.4వేలకు పైగా పెరిగింది. 341 రకం మిర్చి కూడా దేవనూరు డీలక్స్‌తో పోటీ పడుతూ ధరలు పెంచుకుం టోంది. 334, నంబరు-5, సూపర్?-10, 335 బ్యాడిగి వంటి ఇతర రకాల మిరపకాయలకు కూడా మంచి ధరలు లభిస్తున్నా యి. ఈ ధరల పెరుగుదల మిరప రైతులకు కొంత ఊరటనిస్తోం ది.వంటల్లో వాడే మిరపకాయల ధరలు గణనీయంగా పెరుగుతు న్నాయి. ముఖ్యంగా 341, 355, దేవనూర్? డీలక్స్? వంటి రకాలకు డిమాండ్ పెరగడంతో పాటు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో దిగుబడులు తగ్గడం దీనికి ప్రధాన కారణం. కారం మిల్లులు, పచ్చళ్ల తయారీలో ఈ రకాలకు మంచి ఆదరణ ఉంది. గత నెల రోజులుగా గుంటూరు కోసం ఉపయోగించే మిరపకాయల సరఫరా బాగా తగ్గిపోయింది. దీనితో దేవనూర్ డీలక్స్ మిరపకాయల ధరలు ఆకాశాన్నం టుతున్నాయి. జనవరి 6న క్వింటా రూ.20,500 పలికిన ఈ మిరపకాయల ధర, క్రమంగా పెరుగుతూ రూ.23వేలకు చేరింది. ఈ ధరల పెరుగుదల వినియోగదారులపై భారం మోపుతోంది. సాధారణంగా వంటల్లో రోజువారీగా వాడే మిరపకాయల రకాలకు మార్కెట్లో ఎప్పుడూ డిమాండ్ ఉంటుంది. అయితే, ఈసారి దిగుబడులు తగ్గడంతో పాటు, కొన్ని ప్రత్యేక రకాలకు డిమాండ్ పెరగడంతో ధరలు కూడా పెరిగాయి.



# తమిళనాడులో మళ్లీ గవర్నర్ సర్కార్ అసెంబ్లీ నుంచి గవర్నర్ వాకౌట్

**తమిళనాడు:** అసెంబ్లీ ఎన్నికలు సమీపించిన వేళ తమిళనాడులో గవర్నర్ వర్సెస్ రాష్ట్ర ప్రభుత్వం వ్యవహారం మళ్లీ మొదలైంది. తాజాగా మంగళవారం ఉదయం అసెంబ్లీ సెషన్ ప్రారంభం కాగానే రాజకీయ రగడ రాచుకుంది. శాసన సభను ఉద్దేశించి ప్రసంగించడానికి గవర్నర్ ఆర్ఎన్ రవి అసెంబ్లీకి చేరుకున్నారు. తొలుత తమిళనాడు రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. అనంతరం జాతీయ గీతాన్ని ప్లే చేసి, అందరూ ఆలపించాలని అసెంబ్లీ స్పీకర్ ఎం అప్పావుకు గవర్నర్ సూచించారు. అయితే అందుకు స్పీకర్ నిరాకరించారు. దీంతో అసెంబ్లీలో ప్రసంగించకుండానే గవర్నర్ ఆర్ఎన్ రవి వాకౌట్ చేశారు. అలా అసెంబ్లీ ప్రసంగించకుండా గవర్నర్ వాకౌట్ చేయండి ఇది మూడోసారి.మైక్‌ను స్విచ్ఛాఫ్ చేశారు, మాట్లాడనివ్వలేదు : గవర్నర్ కార్యాలయం అసెంబ్లీ నుంచి గవర్నర్ వాకౌట్ చేసిన వెంటనే, సభలో జరిగిన పరిణామాల వివరాలతో తమిళనాడు గవర్నర్ కార్యాలయం లోక్ భవన్ ఓ మీడియా ప్రకటన విడుదల చేసింది. 'సభలో పదేపదే గవర్నర్ ఆర్?ఎన్ రవి మైక్?ను స్విచ్ఛాఫ్ చేశారు. ఆయనను మాట్లాడనివ్వలేదు. దళితులపై దాడులు, దళిత మహిళలపై లైంగిక హింసాకాండ వంటి వ్యవహారాలను గవర్నర్ ప్రసంగంలో రాష్ట్ర ప్రభుత్వం చేర్చలేదు' అని గవర్నర్ కార్యాలయం విమర్శించింది. రాష్ట్ర ప్రభుత్వం తప్పులతడకగా ఉన్న ప్రసంగాన్ని తయారుచేసి గవర్నర్?కు ఇచ్చిందని, అందుకే



ఆయన ప్రసంగించేందుకు నిరాకరించారని స్పష్టం చేసింది. తమిళనాడుకు రూ.12 లక్షల కోట్లు విలువైన పెట్టుబడులు వచ్చాయనే అంశాన్ని ప్రసంగంలో రాశారని, అది వాస్తవదూరమైన అంశమని పేర్కొంది. మరోసారి తమిళనాడు అసెంబ్లీలో జాతీయ గీతం అవమానాన్ని ఎదుర్కోవాల్సి వచ్చిందని లోక్?భవన్ పేర్కొంది. ప్రాథమిక రాజ్యాంగ విధిని అసెంబ్లీ స్పీకర్ అమలు చేయలేదని తెలిపింది. ఈ కారణాల వల్లే అసెంబ్లీ నుంచి గవర్నర్ వాకౌట్ చేశారని వెల్లడించింది.మేం ఇచ్చిన ప్రసంగాన్నే చదవాలి : సీఎం స్టాలిన్‌రాష్ట్ర అసెంబ్లీ సంస్కృతి, సంప్రదాయాలకు తిలోదకాలిస్తూ గవర్నర్ ఆర్?ఎన్ రవి వాకౌట్ చేశారని తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ ఆరోపించారు. అసెంబ్లీ సెషన్ ప్రారంభంలో గవర్నర్ ప్రసంగించాలనే సంప్రదాయానికి తూట్లు పొడిచారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తయారుచేసి ఇచ్చిన ప్రసంగాన్నే గవర్నర్ చదవాల్సి ఉంటుందని, అందులో ఆయన అభిప్రాయాలను చేర్చే అవకాశమే ఉండదని సీఎం స్టాలిన్ తేల్చి చెప్పారు. ప్రసంగంలోకి గవర్నర్ అభిప్రాయాన్ని చేర్చేలా అసెంబ్లీ రూల్స్ ఏవీ లేవన్నారు. ఆరచవతీతీచన్ రవి ఉద్దేశపూర్వకంగానే గత కొన్నేళ్లుగా ఇలా చేస్తున్నారని సీఎం ఆరోపించారు. ఈవిధంగా చేయడం రాష్ట్ర అసెంబ్లీని అవమానించడమే అవుతుందన్నారు. అందుకే రాష్ట్రానికి గవర్నర్? అక్కరలేదనే వైఖరికి డీఎంకే కట్టుబడి ఉందని స్టాలిన్ చెప్పారు. గత సీఎంలు అన్నాదురై, కరుణానిధి కూడా ఇదే విధమైన వైఖరితో పనిచేశారన్నారు. తాను కూడా వారి బాటలోనే నడుస్తున్నట్లు పేర్కొన్నారు.

# ఆఫీస్‌లో రాసలీలలు- డీజీపీ స్థాయి అధికారి రామచంద్రరావు సస్పెండ్

**కర్ణాటక :** కన్నడ నటి రన్యారావు తండ్రి, కర్ణాటక రాష్ట్ర డీజీపీ స్థాయి అధికారి కె.రామచంద్రరావు సస్పెండ్ అయ్యారు. ఆఫీస్‌లోనే పలువురు మహిళలతో అత్యంత సన్నిహితంగా ఉన్నట్లు వీడియోలు వైరల్ కావడంతో కర్ణాటక ప్రభుత్వం విచారణ చేపట్టి రామచంద్రరావును సస్పెండ్? చేసింది. రామచంద్రరావు ప్రవర్తన నిబంధనలను ఉల్లఘించిందని ప్రభుత్వం పేర్కొంది. మంగళవారం ఈ మేరకు సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేసింది.'పబ్లిక్ న్యూస్ ఛానెళ్లు, సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌ల్లో వైరల్ అయిన వీడియోలు, వార్తా నివేదికలను చూశాం. డీజీపీ స్థాయి అధికారి కె రామచంద్రరావు ఒక ప్రభుత్వ ఉద్యోగికి తగని విధంగా అసభ్యకరంగా ప్రవర్తించినట్లు గుర్తించాం. ఆ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం పరిశీలించింది. సదరు అధికారి ప్రవర్తన ఆల్? ఇండియా సర్వీసెస్ నియమాలు 1968లో రూల్ 3ని ఉల్లంఘించింది. ప్రస్తుతం దీనిపై విచారణ జరుగుతోంది. అందుకే తక్షణమే సస్పెండ్ చేయడం అవసరమని రాష్ట్ర ప్రభుత్వం భావించింది. రాష్ట్ర ప్రభుత్వం అనుమతి లేకుండా ఎలాంటి పరిస్థితుల్లోనూ ప్రధాన కార్యాలయాన్ని విడిచి వెళ్లకూడదు. సస్పెండ్? సమయంలో రామచంద్రరావుకు ఏఐఎస్ నియమాలు 1969లోని రూల్ 4 ప్రకారం జీవనభృతి లభిస్తుంది' అని ఉత్తర్వుల్లో ఉంది.దీనిపై కర్ణాటక హోంమంత్రి జీ



పరమేశ్వర స్పందించారు. తక్షణమే చర్యలు తీసుకోవాల్సి వచ్చింనందున ఈ నిర్ణయం తీసుకున్నాం. అతను ఒక సీనియర్ అధికారి అని చూడకుండా, ఎటువంటి సంకోచం లేకుండా మేం చర్య తీసుకున్నాం. విచారణ తర్వాత వచ్చే నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు ఉంటాయి. విచారణ తర్వాత ఏమైన జరగొచ్చు. రామచంద్రరావును ఉద్యోగం నుంచి తొలగించవచ్చు. కేవలం పోలీసు శాఖ మాత్రమే కాదు, ఏ డిపార్టమెంట్ కూడా ఇలాంటివి అంగీకరించదు, అందుకే మేం తక్షణమే చర్య తీసుకున్నాం. ముఖ్యమంత్రి కూడా ఈ విషయంలో కలత చెందారు. ఇది మా శాఖకు సంబంధించిన విషయం. ఇది మాకు సరైనదిగా అనిపించలేదు' అని జీ పరమేశ్వర పేర్కొన్నారు.వీడియో వైరల్‌ఆంధ్రప్రదేశ్?కు చెందిన 1993 బ్యాచ్? ఐపీఎస్? అధికారి రామచంద్రరావు .డీజీపీ స్థాయిలో ఉన్న రామచంద్రరావు మే నెలలో పదవీ విరమణ పొందాల్సి ఉంది. ప్రస్తుతం డైరెక్టరేట్ ఆఫ్ సివిల్ రైట్స్‌ఎన్‌ఫోర్స్‌మెంట్ (డీసీఆర్ఈ) అధిపతిగా విధులు నిర్వహిస్తున్నారు. తాజాగా ఆఫీసులో మహిళలతో అత్యంత సన్నిహితంగా ఉన్న వీడియోలు సోమవారం వైరల్ అయ్యాయి. సుమారు 40 సెకన్ల నిడివితో ఉన్న వీడియోలు బయటకు వచ్చాయి. కార్యాలయంలో పనిచేస్తున్న ఓ వ్యక్తి ఆ వీడియోను చిత్రీకరించడంతో వ్యవహారం వెలుగులోకి వచ్చింది. విధి నిర్వహణ సమయంలో సీనియర్ అధికారి ఇలా ప్రవర్తించడంతో తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. దీంతో సామాజిక మాధ్యమాల్లో వైరల్?గా మారిన దృశ్యాలపై ఉన్నతాధికారులు దర్యాప్తును చేపట్టారు. ఒకవేళ అవి నిజమని తేలితే సదరు అధికారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. దీనిపై కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధారామయ్య స్పందిస్తూ పెద్ద స్థాయి అధికారి అయినా చట్టానికి అతీతులు కాదని అన్నారు.

# కేరళలోనూ వివాదం ప్రసంగంలో కొన్ని పేరాలు చదవని గవర్నర్

**కేరళ :** అసెంబ్లీ సమావేశాలు మంగళవారం నుంచి ప్రారంభమయ్యాయి. అయితే.. తొలి రోజే శాసనసభలో వివాదం చెలరేగింది. అసెంబ్లీ సమావేశాల ప్రారంభం సందర్భంగా గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్? అర్లేకర్ ప్రసంగించారు. ఈ క్రమంలో ప్రభుత్వం ఇచ్చిన ప్రసంగం కాపీలోని పలు అంశాలను చదవకపోవడంపై ఆ రాష్ట్ర ప్రభుత్వం అసంతృప్తి వ్యక్తం చేసింది. మంత్రిమండలి ఆమోదించిన ప్రసంగం కాపీలోని రెండు భాగాలను గవర్నర్ చదవకుండా వదిలేశారని సీఎం పినరయి విజయన్?పేర్కొన్నారు. అర్లేకర్? సభ నుంచి వెళ్లిన తర్వాత సీఎం ప్రసంగిస్తూ.. ఈ విషయాన్ని వెల్లడించారు. ప్రసంగం కాపీలో 12వ పేరా ప్రారంభ అంశాలను, 15వ పేరా ముగింపు అంశాలను గవర్నర్? చదవలేదని స్పీకర్ దృష్టికి తీసుకెళ్లారు



సీఎం.ఇదే సమయంలో.. శాసన సభ స్పీకర్ ఏఎన్.షంసీర్ కూడా కీలక విషయాన్ని వెల్లడించారు. నిబంధనల ప్రకారం.. రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించిన విధాన ప్రసంగాన్నే అధికారికంగా భావిస్తామని పేర్కొన్నారు. కొన్ని అంశాలను వదిలేస్తూ.. గవర్నర్ చేసిన ప్రసంగాన్ని అధికారికంగా గుర్తించబోమని స్పీకర్ స్పష్టం చేశారు.కాగా.. తమిళనాడు శాసనసభ సమావేశంలోనూ అక్కడి గవర్నర్? ఆరచవతీతీచన్.రవి ప్రసంగం మధ్యలోనే అసెంబ్లీ నుంచి వెళ్లిపోవడం తీవ్ర చర్చనీయాంశమైంది. గవర్నర్.. సభలో రాష్ట్ర గీతం అనంతరం జాతీయ గీతం వినిపించాలని కోరారు. అందుకు స్పీకర్ తిరు ఎం.అప్పవు నిరాకరించారు. తమిళనాడు అసెంబ్లీ సంప్రదాయం ప్రకారం రాష్ట్ర గీతం ఆలపించి, సభ ముగింపులో జాతీయ గీతాన్ని ఆలపిస్తారు. ఈ విషయంలో గవర్నర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ సభ నుంచి వాకౌట్ చేశారు.

# అలాంటి వారికి దేశ రాజకీయాల్లో చోటులేదు: నితిన్ నబీన్

భారతీయ జనతా పార్టీ నూతన జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్ సిన్హా ఏకగ్రీవంగా ఎన్నికైన సంగతి తెలిసిందే. మంగళవారం ఉదయం 11 గంటల సమయంలో ఆయన జాతీయ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటి సారి ఆయన పార్టీ కార్యకర్తలతో సమావేశమయ్యారు. భారత్ మాతాకీ జై అంటూ తన ప్రసంగాన్ని మొదలుపెట్టిన ఆయన.. 'ముందుగా మీ అందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు. ఒక సాధారణ కార్యకర్తనైన నన్ను పార్టీలోనే అత్యంత ఉన్నతమైన పదవికి చేరేలా చేశారు. నేను మీకు తలవంచి నమస్కరిస్తున్నాను' అని అన్నారు.ప్రధాని మోదీపై ప్రశంసలు.జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ సిన్హా.. ప్రధాని మోదీపై ప్రశంసల జల్లులు కురిపించారు. ఆయనకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రధాని మోదీ నిరంతరంగా దేశం కోసం పాటుపడుతున్న తీరును సాధారణ కార్యకర్తలమైన



తాము గమనిస్తూనే ఉన్నామన్నారు. ఆయన తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ.. 'అది నేను నేషనల్ జనరల్ సెక్రటరీగా ఉన్న సమయం. అప్పుడు మీరు(ప్రధాని మోదీ) సభావన మిషన్ ప్రోగ్రామ్ సందర్భంగా ప్రతీ ఒక్కరి కష్టాలను అడిగి తెలుసుకోవటం చూశాను. ఆ ప్రోగ్రామ్ తర్వాత మేము మీ గ్రీన్ రూములో మిమ్మల్ని కలిశాము. గుజరాత్ నుంచి చాలా మంది ఆ ప్రోగ్రామ్?కు ఎందుకు వస్తున్నారో భావోద్వేగపూరితంగా మీరు మాకు వివరించారు. ప్రజల ఎమోషన్స్?తో కనెక్ట్ అయ్యే వారే గొప్ప నాయకులు అవుతారని నాకు అప్పుడు అర్థమయింది' అని చెప్పారు.ఈ సందర్భంగా నితిన్ నబీన్ ప్రతిపక్షాలపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. తమిళనాడు ప్రభుత్వం తిరుప్పరన్కుండ్రం కొండపై కార్తీగై దీపం పండుగ జరగకుండా ఆపడాన్ని ఆయన తప్పుబట్టారు. సోమనాథ్, రామ సేతు, ఇతర చిహ్నాల గురించి మాట్లాడితే ప్రతి పక్ష పార్టీలు అసహనానికి గురవుతాయని అన్నారు. రామ సేతు లేదు అనే వారికి, కార్తీగై దీపం పండుగను అడ్డుకునే వారికి భారత రాజకీయాల్లో చోటులేదని పేర్కొన్నారు.

# పట్నా హైకోర్టులో సరికొత్త రికార్డు- ఒకే రోజులో 510 కేసుల విచారణ


**పట్నా :** హైకోర్టులో సోమవారం రికార్డు స్థాయిలో కేసులపై విచారణ జరిగింది. ఏకంగా 510 కేసులను ఒకే రోజులో విచారణ జరిపి, హైకోర్టు చరిత్రలోనే సరికొత్త రికార్డును నెలకొల్పింది. సోమవారం (జనవరి 19) జస్టిస్ ఆర్‌పీ మిశ్రా ఏకసభ్య ధర్మాసనం మద్యనిషేధ చట్టానికి సంబంధించిన కేసులపై విచారణ జరిపింది.బద్దలైన పాత రికార్డుపట్నా హైకోర్టు చరిత్రలో ఇప్పటివరకు ఒకే రోజులో ఇంత పెద్ద సంఖ్యలో కేసులపై విచారణ జరిగిన దాఖలాలు లేవు. గతంలో ఒక రోజు 500 కంటే తక్కువ కేసులపై మాత్రమే విచారణ జరిగిన రికార్డు ఉంది. సోమవారం జస్టిస్ ఆర్?పీ మిశ్రా ఏకసభ్య ధర్మాసనంలో మొత్తం 510 కేసులు విచారణకు జాబితా చేశారు. దీంతో సోమవారం సరికొత్త రికార్డ్‌ను సృష్టించింది.'475 కేసులకు తక్షణమే




పరిష్కారం'జాబితాలో ఉన్న అన్ని కేసులను పట్నా కోర్టు సోమవారం విచారణకు పిలిచింది. న్యాయవాదులు హాజరు కాని కేసులను తదుపరి రోజుకు వాయిదా వేస్తూ ఆదేశాలు జారీ చేసింది. న్యాయవాదులు హాజరైన కేసులన్నింటిపై విచారణ పూర్తి చేసింది. మొత్తం 475 కేసులను అదే రోజు పరిష్కారించింది. కేసుల నిర్వాహణలో ప్రభుత్వ న్యాయవాదుల పాత్రకేసుల వేగవంతంగా పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున హాజరైన సహాయ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు (ఏపీపీలు) చౌబే జవాహర్, రేణు కుమారి, నిత్యానంద్ తివారీ ముఖ్య పాత్ర పోషించారు. ఏపీపీల బృందం పెద్ద పరిమాణంలో ఉన్న కేసు డైరీలను చదివి, నిందితుల వివరాలను కోర్టుకు స్పష్టంగా తెలియజేశారు. దీంతో కోర్టు త్వరితగతిన ఆదేశాలు జారీ చేయగలిగింది. విచారణ సమయంలో కేసు డైరీలు, అందుకు సంబంధించిన వాస్తవాలు, నిందితుల క్రిమినల్ హిస్టరీ వంటి ప్రతి అంశాన్ని సవివరంగా పరిశీలించామి ప్రాసిక్యూషన్ తరఫు న్యాయవాదులు తెలిపారు. దీంతో నిర్ణయం తీసుకునే అవకాశం లభించిందని చెప్పారు.

# శబరిమల బంగారం చోరీ కేసు
## కేరళ, కర్ణాటక తమిళనాడు రాష్ట్రాల్లో ఈడీ సోదాలు

**శబరిమల:** శబరిమల ఆలయ బంగారం చోరీ కేసులో ఈడీ నేడు కేరళ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో సోదాలు చేపట్టింది. మొత్తం 21 చోట్ల సోదాలను ప్రారంభించింది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ఉన్నికృష్ణన్, దేవశ్వం బోర్డు మాజీ అధ్యక్షుడు ఎ.పద్మకుమార్‌కు సంబంధించిన పలు ప్రాంతాల్లో ఈడీ అధికారులు సోదాలు చేపట్టారు. నిధులను మళ్లించిన తీరు, లబ్ధిదారులు



ఎవరో తేల్చే దిశగా ఆధారాలు సేకరించేందుకు ఈడీ ప్రయత్నిస్తోంది. మరోవైపు, ఈ కేసుపై హైకోర్టు ఆదేశాలతో రంగంలోకి దిగిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) కూడా విచారణను ముమ్మరం చేసింది. శబరిమల ఆలయ సన్నిధానంలోని బంగారు తాపడాల నాణ్యతను పరీక్షించేందుకు త్వరలో శాంపిల్స్?ను సేకరించనుంది శబరిమల ఆలయ తాపడాల పునరుద్ధరణలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలతో కేరళ పోలీసులు ఎఫచవతీతీచఆర్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. దీని ఆధారంగా ఈడీ కూడా పీఎమచవతీతీచల్?ఏ చట్టం కింద కేసు నమోదు చేసుకుని దర్యాప్తును చేపట్టింది. బంగారం చోరీకి సంబంధించి దేవశ్వం బోర్డు అధికారులు, మధ్యవర్తులు, జువెలర్స్? కలిసి భారీ కుట్రకు తెరలేపినట్టు పోలీసులు ప్రాథమిక అంచనాకు వచ్చారు. ఆలయంలోని బంగారు తాపడాలను రాగి తాపడాలుగా రికార్డుల్లో తప్పుడు వివరాలు నమోదు చేయించి గోల్?మాల్?కు తెరతీసినట్టు ప్రాథమిక విచారణలో తేలింది. నిజానిజాలు తేల్చేందుకు సంబంధిత విభాగాల అధికారులు దర్యాప్తును ముమ్మరం చేశారు.

# బీజేపీ ఎంపీ ఇంట్లో చోరీ రూ.5.4 లక్షలు ఎత్తుకెళ్లిన మాజీ పనిమనిషి

**ఢిల్లీ :** బీజేపీ ఎంపీ, నటుడు మనోజ్ తివారీకి చెందిన ముంబైలోని ఇంట్లో దొంగతనం జరిగింది. గతంలో ఆ ఇంట్లో పని చేసిన మాజీ పనిమనిషి ఒకరు ఈ చోరీకి పాల్పడ్డట్లు సీసీ టీవీ ఫుటేజ్ ద్వారా వెల్లడైంది. రెండు దఫాలుగా జరిగిన చోరీలో మొత్తం రూ.5.4 లక్షలు దోచుకెళ్లినట్లు గుర్తించారు. మనోజ్ తివారి భోజ్ పురి సినీ పరిశ్రమలో నటుడిగా, సింగర్ గా గుర్తింపు తెచ్చుకున్నాడు.అతడు ప్రస్తుతం



ఈశాన్య ఢిల్లీ నుంచి బీజేపీ తరఫున ఎంపీగా గెలుపొందారు. అతడికి ముంబైలోని అంధేరి ప్రాంతంలో ఒక ఫ్లాట్ ఉంది. ఆ ఫ్లాట్లో కొంతకాలం క్రితం సురేంద్ర కుమార్ దీనానాథ్ శర్మ అనే వ్యక్తి పని చేసేవాడు. అతడిని రెండేళ్లక్రితం పనిలోనుంచి తొలగించారు. కానీ, ఇంట్లో పనిచేసిన సమయంలో ఇంటికి సంబంధించి డూప్లికేట్ కీ రెడీ చేసుకున్నాడు. గత ఏడాది జూన్ నెలలో, ఇంట్లో ఎవరూ లేని సమయంలో డూప్లికేట్ కీ ద్వారా ఇంట్లోకి అక్రమంగా చొరబడి రూ.4.4 లక్షలు దొంగిలించాడు. అప్పట్లో ఈ చోరీ ఎవరు చేశారో గుర్తించలేకపోయారు. ఈ ఘటనతో ఇంట్లో సీసీ కెమెరాలతోపాటు, థెఫ్ట్ అలర్ట్ ఏర్పాటు చేసుకున్నారు. అయితే, తాజాగా దీనానాథ్ శర్మ మరోసారి చోరీ చేశాడు. అదే డూప్లికేట్ కీతో ఇంట్లోకి ప్రవేశించి కప్ బోర్డులోని రూ.1 లక్ష ఎత్తుకెళ్లాడుకానీ, ఈసారి తివారి మేనేజర్ పాండే మొబైల్ కు దీనికి సంబంధించి అలర్ట్ వచ్చింది. ఇంట్లోకి ఎవరో అక్రమంగా ప్రవేశించారనే అలర్ట్ తో మొబైల్ ద్వారా సీసీ కెమెరాల్ని పరిశీలించగా.. శర్మ చోరీ చేయడాన్ని గుర్తించారు. దీంతో అక్కడి సెక్యూరిటీకి సమాచారం గా.. పోలీసుల సహకారంతో నిందితుడు దీనానాథ్ శర్మను అదుపులోకి తీసుకెళ్లారు. రూ.1 లక్ష స్వాధీనం చేసుకున్నారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు.

# 24 గంటల్లోగా ప్రూవ్ చేసుకోండి అవిముక్తేశ్వరానందకు నోటీసులు



**ప్రయాగ్‌రాజ్:** శంకరాచార్య అవిముక్తేశ్వరానంద ప్రయాగ్‌రాజ్‌లో గడ్డు పరిస్థితులు ఎదురయ్యాయి. నిజమైన శంకరాచార్యా అవునా కాదా అని 24 గంటల్లోగా నిరూపించుకోవాలని ఆయనకు మాఘమేళ అధికారులు నోటీసులు జారీ చేశారు. మౌని అమావాస్య రోజున తన రథాన్ని అధికారులు అడ్డుకోవడంతో ఆయన ఆందోళనకు దిగారు. దీంతో మేళా అధికారులు రంగంలోకి దిగి.. 24 గంటల్లోగా నిజమైన శంకరాచార్య అని నిఆదేశించారు.మాఘ మేళ వద్ద అవిముక్తేశ్వరానంద క్యాంపును ఏర్పాటు చేశారు. అక్కడకు వెళ్లిన అధికారి అనిల్ కుమార్ నోటీసులు జారీ చేశారు. జ్యోషి మఠంకు చెందిన శంకరాచార్య పోస్టుపై చాన్నాళ్లుగా వివాదం చెలరేగుతున్నది. ఆ కేసు సుప్రీంకోర్టు ప?రిధిలో ఉన్నది. తుది తీర్పు వెల్లడించే వరకు ఎర్నీ శంక?రాచార్యగా ప్రకటించరాదు అని, పట్టాభిషేకం కూడా నిర్వహించరాదు అని 2022 అక్టోబర్ 14వ తేదీన సుప్రీం ఆదేశాలు ఇచ్చింది. ఆ పోస్టును ఎవరూ ఆక్రమించరాదు అని కోర్టు చెప్పింది.కోర్టు ఆదేశాలను ధిక్కరిస్తూ మాఘమేళ క్యాంపు వద్ద జ్యోతిపీఠం శంక?రాచార్య అంటూ అవిముక్తేశ్వరానంద బోర్డు పెట్టుకున్నారు.

# విషాదం హీలియం సిలిండర్ పేలి ఒకరి మృతి, 18 మందికి గాయాలు

**తమిళనాడు:** కల్లకురిచ్చి జిల్లాలోని మనలూర్‌పేట్టైలో తెన్‌పెన్నై నదీ ఉత్సవంలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. బెలూన్లలో గ్యాస్ నింపడానికి ఉంచిన ఓ హీలియం సిలిండర్పేలడంతో ఒకరు మృతి చెందారు. మరో 18 మంది తీవ్రంగా గాయపడ్డారని తిరువణ్ణామలై జిల్లా కలెక్టర్ తర్పగరాజ్ తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు.. ఘటనా స్థలానికి చేరుకుని



క్షతగాత్రులను స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వీరిలో ఆరుగురి పరిస్థితి విషమంగా ఉందని.. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశమున్నట్టు వైద్యులు వెల్లడించారు.ప్రమాదానికి కారణమైన సిలిండర్ చిన్నదే అయినా.. ఒక్కసారిగా పేలడంతో అక్కడివారంతా తీవ్ర భయాందోళనకు గురయ్యారని స్థానికులు చెప్పారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని.. సిలిండర్ పేలిన ప్రదేశంలో ఫోరెన్సిక్ అధికారుల సాయంతో దర్యాప్తు చేపట్టారు. సిలిండర్?లో పీడనం ఎక్కువ కావడంవల్లే ప్రమాదానికి కారణమైన ఉండొచ్చని అధికారులు భావిస్తున్నారు.


TGTEL/25/A3750 ... నిజమే ...
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక

# బ్యాటింగ్‌లో పవర్ బౌలింగ్‌లో పస లేనే లేదు



న్యూజిలాండ్ చేతిలో టీమిండియా దిగ్భ్రాంతికరమైన వన్డే సిరీస్ ఓటమిని చవిచూసింది. ఇండోర్?లో జరిగిన చివరి వన్డేలో న్యూజిలాండ్ 41 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఇది భారతదేశంలో న్యూజిలాండ్ సాధించిన తొలి వన్డే సిరీస్ విజయం. ఈ ఫలితం టీమ్ ఇండియా సన్నాహాలను పెద్దగా ప్రభావితం చేయకపోయినా, వన్డే ప్రపంచ కప్ ఇంకా ఏడాదిన్నర దూరంలో ఉన్నందున, ఈ సిరీస్ ఒక ప్రశ్నను లేవనెత్తింది. ఈ క్రమంలో రవీంద్ర జడేజా టీమ్ ఇండియాతో ప్రయాణం ముగిసిందా అనే అనుమానం మొదలైంది.జడేజా వైఫల్యం..గత కొన్ని నెలలుగా, టీం ఇండియాలో ఇద్దరు బ్యాట్స్?మెన్?ల కెరీర్?ల గురించి ప్రశ్నలు తలెత్తుతున్నాయి. గత సంవత్సరం టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్ అయిన తర్వాత, విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ వన్డే ఫార్మాట్‌లో మనుగడ సాగించే అవకాశం లేదని భావించారు. అయితే, వారి స్థిరమైన అద్భుతమైన ప్రదర్శనలతో అందరి అంచనాలను తప్పని నిరూపించారు.కానీ, అందరి దృష్టి రోహిత్, కోహ్లీ కెరీర్‌పైనే ఉన్నప్పటికీ, వన్డే ఫార్మాట్‌లో రవీంద్ర జడేజా ప్రదర్శన కూడా ప్రశ్నార్థకంగా మారింది. టెస్టుల్లో టీమ్ ఇండియా తరపున నిలకడగా రాణించిన జడేజా, వన్డే క్రికెట్‌లో ఆ ఘనతను పునరావృతం చేయడంలో పదే పదే విఫలమయ్యాడు. న్యూజిలాండ్?తో జరిగిన వన్డే సిరీస్ అతనికి పీడకలగా మారింది. సిరీస్‌లోని మూడు మ్యాచ్‌లలో అతను పరుగులు కూడా చేయలేకపోయాడు. అలాగే, వికెట్లు కూడా తీలేక పోయాడు.బ్యాట్ తోపాటు, బంతి కూడా పనిచేయ లే..ఈ సిరీస్?లో మూడు మ్యాచ్?ల్లో జడేజా కేవలం 43 పరుగులు మాత్రమే చేశాడు. అతని సగటు 14.33, అతని స్ట్రైక్ రేట్ కూడా కేవలం 66.15. ఈ సిరీస్?లో రెండు జట్ల తరపున బ్యాటింగ్ చేసిన 22 మంది ఆటగాళ్లలో, మహ్మద్ సిరాజ్ (50) మాత్రమే జడేజా కంటే దారుణమైన స్ట్రైక్ రేట్?ను కలిగి ఉన్నాడు. అంతేకాకుండా, ఈ సిరీస్?లో జడేజా తన 13 ఏళ్ల నిరీక్షణను ముగించడంలో విఫలమయ్యాడు. గత 13 ఏళ్లలో జడేజా సొంతగడ్డపై వన్డే ఫార్మాట్?లో ఒక్క అర్ధ సెంచరీ కూడా చేయలేదు.ఇది కూడా చదవండి: ఎఖఒ ×అఎఖ: టీమిండియా ఓటమికి అతిపెద్ద విలన్ ఇతడే.. కట్?చేస్తే.. వన్డేల నుంచి రిటైర్మెంట్?కానీ, జడేజా బౌలింగ్ అతని బ్యాటింగ్ మాత్రమే కాదు, అతని బౌలింగ్ కూడా మరింత ఇబ్బందికరంగా మారింది. అతను మూడు మ్యాచ్?లలో కలిపి 23 ఓవర్లు బౌలింగ్ చేశాడు. కానీ, ఒక్క వికెట్ కూడా తీయలేకపోయాడు. ఈ మ్యాచ్‌లలో దేనిలోనూ అతను పూర్తిగా 10 ఓవర్లు బౌలింగ్ చేయలేదు. 6 ఎకానమీ రేట్‌తో 141 పరుగులు ఇచ్చాడు. అందువల్ల, అతను తన కెరీర్?లో స్వదేశంలో న్యూజిలాండ్?తో జరిగిన ఆరు వన్డేల్లో ఒక్క వికెట్ కూడా తీయలేదు.ప్రపంచ కప్ తర్వాత జడేజా టీ20 క్రికెట్ నుంచి రిటైర్ అయ్యాడు. కానీ, టెస్టుల్లో అతను మంచి ప్రదర్శన చేస్తూనే ఉన్నాడు. ఇక్కడ కూడా అతని బౌలింగ్ ప్రదర్శన కొద్దిగా తగ్గింది. కానీ, అతను బ్యాట్‌తో తన బలాన్ని ప్రదర్శిస్తూనే ఉన్నాడు. అయితే, వన్డేల్లో అతని ప్రదర్శన క్రమంగా తగ్గుతూ వచ్చింది. ఇండోర్ వన్డేలో, టీమ్ ఇండియాకు అతని బ్యాటింగ్ నైపుణ్యం అవసరమైనప్పుడు, ఎడమచేతి వాటం స్పిన్నర్ వేసిన షాట్ కొట్టిన తర్వాత అతను అవుట్ అయ్యాడు. హోల్కర్ స్టేడియం లాంటి చిన్న బౌండరీలు ఉన్న మైదానంలో కూడా అతని షాట్ ఫీల్డర్ చేతిలో పడింది.

# మీ సేవలిక చాలు గంభీర్‌పై అభిమానుల ఆగ్రహం




ఢిల్లీ: భారత క్రికెట్ జట్టు హెడ్‌కోచ్ గౌతం గంభీర్ పరిస్థితి సిరీస్ సిరీస్‌కూ దయనీయ మవుతున్నది. గౌతీ హయాంలో 'మెన్ ఇన్ బ్లూ' మునుపెన్నడూ ఎదుర్కోని ఓటములను మూటగట్టుకుంటున్న నేపథ్యంలో అభిమానుల్లో అతడిపై ఆగ్రహం కట్టలు తెంచుకుంటున్నది. గంభీర్? రావడానికి ముందు స్వదేశంలో తిరుగులేని శక్తిగా ఆధిపత్యం చెలాయిస్తూ విదేశాల్లోనూ సంచలన విజయాలు సాధించిన భారత జట్టు వైభవం క్రమంగా మసకబారడమే గాక రోజురోజుకూ మరింత దిగజారుతున్నది. విదేశాల సంగతి పక్కనబెడితే కనీసం సొంతగడ్డపైనా సిరీస్‌లను కాపాడుకోలేని దుస్థితిలో టీమ్‌ఇండియా ఉందని చెప్పడంలో అతిశయోక్తి లేదు.ఎవరెన్ని చెప్పినా ఈ ఓటములన్నింటికీ సమాధానం వెతకాల్సి వస్తే అన్ని వేళ్లూ గంభీర్ వైపే చూపిస్తున్నాయి. 15 నెలల క్రితం.. గంభీర్ భారత హెడ్‌కోచ్ పగ్గాలు చేపట్టాక ఆతిథ్య జట్టును టెస్టుల్లో వైట్‌వాష్ చేసిన న్యూజిలాండ్, తాజాగా వన్డేల్లోనూ మట్టికరిపించడంతో గంభీర్ ఇకనైనా తప్పుకుంటే మంచిదని అభిమానులు మండిపడుతున్నారు. సోషల్ మీడియా వేదికగా అతడిని టార్గెట్ చేస్తూ 'మీ సేవలిక చాలు.. జట్టును ఇంకా దిగజార్చొద్దు. దిగిపోండి మహాప్రభో' అంటూ అతడిని ట్రోల్ చేస్తున్నారు. ఇక మాజీ క్రికెటర్లు, క్రీడా పండితుల విమర్శలైతే సరేసరి!నాటి నుంచే.టెస్టుల్లో అశ్విన్, కోహ్లీ, రోహిత్ రిటైర్మెంట్, షమీ జట్టులో చోటు కోల్పోవడం వంటి కారణాలతో భారత జట్టు బలహీనపడిందనేది కండ్ల ముందు కనబడుతున్న వాస్తవం. ప్రస్తుతం సంధి దశలో ఉన్న మెన్? ఇన్? బ్లూ.. నిరుడు ఇంగ్లండ్‌తో సిరీస్‌ను మినహాయిస్తే బోర్డర్, గవాస్కర్ ట్రోఫీని 1-4తో కోల్పోవడం, కొద్దిరోజుల క్రితమే దక్షిణాఫ్రికాతోనూ వైట్‌వాష్‌కు గురవడంతో గంభీర్?పై అభిమానుల్లో ఆగ్రహజ్వాల రేగింది. దక్షిణాఫ్రికా సిరీస్ తర్వాత అతడిని హెడ్‌కోచ్‌గా తప్పియ్యాలన్న డిమాండ్? ఊపందుకోగా తాజాగా కివీస్‌తో వన్డే సిరీస్ ఓటమితో గంభీర్? పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డట్టైంది.అనాలోచిత నిర్ణయాలతో.సంధి దశలో ఉన్న భారత జట్టు టెస్టుల్లో ప్రదర్శన ఎలా ఉన్నా ఇంకా వన్డేల్లో ఆడుతున్న రోహిత్, కోహ్లీ, ఇతర సీనియర్లతో పరిమిత ఓవర్ల ఫార్మాట్?లో భారత ప్రదర్శన మెరుగ్గానే ఉంది. టీ20ల్లోనూ భారత్? నంబర్‌వన్ జట్టుగా కొనసాగుతున్నది. అయితే న్యూజిలాండ్‌తో సిరీస్ మాత్రం వన్డేల్లో పడిపోతున్న భారత జట్టు ప్రదర్శనకు నిలువుటద్దం అని చెప్పకతప్పదు. టెస్టుల్లో మాదిరిగానే ఈ సిరీస్‌లో గంభీర్ సెలక్షన్ నిర్ణయాలు, అమలుచేసిన వ్యూహాలు దారుణంగా దెబ్బతీశాయి.భారత ప్రధాన ఆయుధమైన స్పిన్ విభాగంలో కుల్‌దీప్, జడేజా దారుణంగా తేలిపోయినా వారిని రిప్లేస్ చేయడంలో గంభీర్ విఫలమయ్యాడు. న్యూజిలాండ్ కేన్ విలియమ్సన్, మిచెల్ శాంట్నర్, టామ్ లాథమ్ వంటి అగ్రశ్రేణి క్రికెటర్లు కాకుండా ద్వితీయ, తృతీయ శ్రేణి ఆటగాళ్లతో జీర్ణించుకోలేకపోతున్నారు. అందుకే సిరీస్? ఓడగానే 'గంభీం గో బ్యాక్' హ్యాష్‌ట్యాగ్ ఎక్స్‌లో ట్రెండ్ అయింది.అదే ఆఖరి అవకాశం!న్డే సిరీస్ ఓటమి గంభీర్‌కు మరింత ఇబ్బందికర పరిస్థితులను తీసుకొచ్చిందని చెప్పక తప్పదు. జట్టు ప్రదర్శనపై అతడు ఎంత మాత్రం గౌతీ వైఫల్యానికి నిలువెత్తు నిదర్శనం. మరికొద్ది రోజుల్లో టీ20 ప్రపంచకప్? ముందున్న నేపథ్యంలో ఆ ప్రతిష్టాత్మక టోర్నీలో నిలిచి గెలిస్తేనే గంభీర్? కోచ్?గా కొనసాగే అవకాశము ంటుంది. ఆ టోర్నీలో ఫలితం ఏమాత్రం తేడా కొట్టినా అతడు బీసీసీఐ ఆగ్రహానికి గురవ్వక తప్పదన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి.

# వన్డే సిరీస్ ఓటమితో గిల్ కీలక నిర్ణయం.. మళ్లీ దేశవాళీ క్రికెట్ కు సై




టెస్టు, వన్డే సారథిగా పట్టాభిషేకం తర్వాత శుభ్‌మన్ గిల్ కు గడ్డుకాలం మొదలైంది. ఇంగ్లండ్ పర్యటనలో సెంచరీలు మినహాయిస్తే వన్డే, టీ20ల్లో పేలవ ప్రదర్శనతో జట్టు ఓటమికి బాధ్యుడవుతున్నాడు గిల్. ఇండోర్ వన్డేలోనైనా కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడుతాడనుకంటే 23 పరుగులకే వికెట్ పారేసుకున్నాడు. దాంతో.. మళ్లీ ఫామ్‌లోకి రావడం కోసం కీలక నిర్ణయం తీసుకున్నాడు గిల్. ఇటీవల నాయకుడిగా తేలిపోతున్న అతడు దేశవాళీ క్రికెట్ ఆడేందుకు సిద్ధమవుతున్నాడు.స్వదేశంలో దక్షిణాఫ్రికాతో టెస్టు సిరీస్‌లో మెడ గాయంతో బ్రేక్ తీసుకున్న శుభ?ఎన్ గిల్.. పునరాగమనం తర్వాత నిరాశపరుస్తున్నాడు. న్యూజిలాండ్‌పై మూడు వన్డేల్లో అతడు ఒక్కటంటే ఒక్క అర్ధశతకం కాదుకదా జట్టును గెలిపించే పెద్ద ఇన్నింగ్స్ ఆడలేదు. నిర్ణయాత్మక మూడో వన్డేలోనూ 23 పరుగులకే జేమీసన్ ఓవర్లో బౌల్డయ్యాడు. దాంతో, మరోసారి 'ఇప్పుడే గిల్‌కు వన్డే కెప్టెన్సీ అవసరమ? కేఎల్ రాహుల్ ఉన్నాడుగా 'అనే డిమాండ్లు వినిపిస్తున్నాయి.ఈ నేపథ్యంలో ఫామ్‌తో మళ్లీ మునపటి గిల్?ను తలపించాలని అతడు.. కీలక నిర్ణయం తీసుకున్నాడు. దేశవాళీ ఆడేందుకు సిద్ధమవుతున్న భారత కెప్టెన్ ఇండోర్? నుంచి సోమవారం ఉదయమే ఢిల్లీ చేరుకున్నాడు. అక్కడి నుంచి రాజ్‌కోట్ వెళ్లనున్నాడు. అక్కడ జనవరి 22న స్వరాష్ట్రతో మ్యాచ్?లో పంజాబ్ తరపున గిల్ ఆడనున్నాడు. ఈ విషయాన్ని పంజాబ్ క్రికెట్ సంఘం ధ్రువీకరించింది.'రంజీ ట్రోఫీలో శుభ్?మన్ గిల్ ఆడడపై స్పష్టత వచ్చింది. సౌరాష్ట్ర మ్యాచ్?లో అతడు బరిలోకి దిగనున్నాడు. దేశవాళీ క్రికెట్ ఆడడం కోసం భారత కెప్టెన్ 8 గంటలు విమాన ప్రయాణం చేయనున్నాడు. అంకితభావమంటే అది' అని పీసీఏ తెలిపింది. రంజీ ట్రోఫీలో పంజాబ్ జట్టు ఎలైట్ గ్రూప్ బీలో ఉంది.

# జర్మనీని దాటేసి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్‌సంచలన నివేదిక



ప్రస్తుతం భారత ఆర్థిక వ్యవస్థ దూసుకెళ్తోంది. ఇదే ధోరణి కొనసాగితే 2028 నాటికి భారత్? ప్రపంచపు మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతుందని, అలాగే 2030 నాటికి భారత్ ఎగువ మధ్య ఆదాయ (అప్పర్ మిడిల్ ఇన్‌కం) దేశాల జాబితాలో చేరుతుందని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీసెర్చ్? తాజా నివేదికలో పేర్కొంది.నివేదిక ప్రకారం.. భారతదేశ ఆదాయ నిర్మాణం ఒక పెద్ద పరివర్తనకు గురైంది. భారతదేశం 2007లో తక్కువ ఆదాయం ఉన్న దేశం నుండి 'తక్కువ మధ్య ఆదాయ' దేశంగా మారింది. 2009లో తలసరి ఆదాయం సుమారు 1,000 డాలర్లకు చేరుకుంది. 2019లో 2,000 డాలర్ల చుట్టూ ఉంది. 2026 నాటికి తలసరి ఆదాయం 3,000 డాలర్లకి చేరుకుంటుందని, 2030 నాటికి దాదాపు 4,000 డాలర్లకి చేరుకుంటుందని ఎాదీ× అంచనా వేసింది. ప్రపంచ బ్యాంకు ప్రస్తుత వర్గీకరణ వ్యవస్థ ప్రకారం.. ఈ స్థాయి భారతదేశాన్ని ఎగువ-మధ్య-ఆదాయ వర్గంలోకి మారుస్తుంది.అప్పర్ మిడిల్ ఇన్‌కమ్ కంట్రీ అంటే ఏమిటి?ప్రపంచ బ్యాంకు దేశాలను వాటి తలసరి స్థూల జాతీయ ఆదాయం ఆధారంగా వర్గీకరిస్తుంది. 2024 సంవత్సరానికి ప్రపంచ బ్యాంకు లక్ష్యం ప్రకారం..దిగువ మధ్యతరగతి ఆదాయం: 1,136 డాలర్ల నుంచి 4,495 డాలర్లుఉన్నత మధ్యతరగతి ఆదాయం: 4,496 డాలర్ల నుంచి 13,935 డాలర్లుఅధిక ఆదాయం: 13,936 డాలర్ల కంటే ఎక్కువ ప్రకారం2030 నాటికి భారతదేశం తలసరి 4,000 నుంచి 4,500 డాలర్లకు చేరుకుంటుంది. ఈ స్థాయి భారతదేశాన్ని ఎగువ మధ్యతరగతి ఆదాయం విభాగంలోకి తీసుకువెళుతుంది.1962: భారతదేశ తలసరి ఆదాయం దాదాపు 90 డాలర్లు 2007: 910 తలసరి ఆదాయంతో భారత్? తక్కువ మధ్యతరగతి ఆదాయ దేశంగా మారింది2019: తలసరి ఆదాయం 2,000 డాలర్లు2026 (అంచనా): 3,000 డాలర్లు2030 (అంచనా): 4,000 డాలర్లతో ఎగువ మధ్యతరగతి ఆదాయయాదీ× రీసెర్చ్ ప్రకారం గత దశాబ్దంలో భారతదేశం సగటు ఆర్థిక వృద్ధి రేటు ప్రపంచ వృద్ధి పంపిణీలో అగ్ర దేశాలలో ఒకటిగా నిలిచింది. భారతదేశం ఇప్పుడు ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో .10 భారతదేశం కంటే చాలా తక్కువ దేశాలు వేగంగా వృద్ధి చెందాయి.

# మీరు నెలకు రూ.2000 డిపాజిట్ చేస్తే మెచ్యూరిటీ




పోస్ట్ ఆఫీస్ సాధారణ ప్రజల కోసం అనేక చిన్న పొదుపు పథకాలను అందిస్తుంది. వాటిలో ముఖ్యమైనది నేషనల్ సేవింగ్స్ రికరింగ్ డిపాజిట్ ఖాతా. భారత ప్రభుత్వం మద్దతుతో ఈ పోస్ట్ ఆఫీస్ =ఐ పథకం క్రమశిక్షణ కలిగిన, సురక్షితమైన పొదుపు ఎంపిక. ఇది హామీ ఇచ్చిన రాబడిని అందిస్తుంది. మీరు తక్కువ మొత్తంతో పెట్టుబడి పెట్టడం ప్రారంభించవచ్చు. అలాగే కొంతకాలం పాటు గణనీయమైన మూలధనాన్ని నిర్మించవచ్చు.ఆ పథకం ఏమిటి?పోస్ట్ ఆఫీస్ ఆర్?డీ పథకం అనేది నెలవారీ పెట్టుబడి పథకం. దీనిలో మీరు ప్రతి నెలా 5 సంవత్సరాల (60 నెలలు) కాలానికి స్థిర మొత్తాన్ని జమ చేస్తారు. ఈ డిపాజిట్ త్రైమాసిక చక్రవడ్డీని సంపాదిస్తుంది. తక్కువ-రిస్క్, స్థిరమైన రాబడిని కోరుకునే వారికి ఇది మంచి ఎంపిక. ఈ పథకం మార్కెట్-లింక్డ్ కాదు. అందుకే ఇది స్టాక్ మార్కెట్ హెచ్చుతగ్గుల ద్వారా ప్రభావితం కాదు. చీ=×లు (నాన్-రెసిడెంట్ ఇండియన్స్) ప్రస్తుతం ఈ పథకం కింద ఖాతాలను తెరవడానికి అనుమతి ఉందని గుర్తుంచుకోండి.పథకం ముఖ్య లక్షణాలు:పోస్ట్ ఆఫీస్ ఆర్?డీ పథకం ప్రస్తుతం సంవత్సరానికి 6.7% వడ్డీ రేటును అందిస్తుంది (త్రైమాసికంగా కలిపి). పెట్టుబడి కాలం 5 సంవత్సరాలు (60 నెలలు). మీరు నెలకు రూ.100తో (రూ.10 గుణిజాలలో) పెట్టుబడి పెట్టడం ప్రారంభించవచ్చు. గరిష్ట మొత్తం పరిమితి లేదు. మీరు నగదు, చెక్ లేదా ఆన్?లైన్ బదిలీ ద్వారా డబ్బును డిపాజిట్ చేయవచ్చు. ఇంకా మీరు ఒకేసారి 5 సంవత్సరాల వరకు వాయిదాల చెల్లింపులు చేయవచ్చు. మీరు మీ పొదుపు ఖాతాను కూడా లింక్ చేయవచ్చు. మీ నెలవారీ వాయిదాను స్వయంచాలకంగా డెబిట్ అవుతుంది.ఇది కూడా చదవండి: ఎశీఎవ ఎాఖఅ: ఈ ఒక్క పని చేస్తే రూ.50 లక్షల రుణంపై రూ.18 లక్షలు ఆదా.. బ్యాంకర్లు కూడా ఆశ్చర్యపోతారుపోస్ట్ ఆఫీస్ ఆర్‌డీ ఖాతాను ఎవరు తెరవగలరు?ఈ పథకం కింద అనేక వర్గాల వ్యక్తులు ఖాతాను తెరవవచ్చు. పెద్దలతో పాటు 10 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న మైనర్లు కూడా వారి స్వంత పేరుతో ఖాతాను తెరవవచ్చు. ఉమ్మడి ఖాతాలు కూడా అందుబాటులో ఉన్నాయి.నెలకు రూ.2000 పెట్టుబడి పెట్టడం వల్ల వచ్చే రాబడి:పోస్ట్ ఆఫీస్ =ఐలపై వడ్డీ త్రైమాసికానికి ఒకసారి చక్రవడ్డీ అందుతుంది. అంటే ప్రతి మూడు నెలలకు వడ్డీ జోడించడంతో అసలు మొత్తం పెరుగుతుంది. మీరు 5 సంవత్సరాల పాటు ఈ పథకంలో నెలకు రూ.2,000 జమ చేస్తే, పోస్ట్ ఆఫీస్ =ఐ కాలిక్యులేటర్ ప్రకారం, మీరు చివరికి రూ.22,732 రాబడిని అందుకుంటారు. గణన ఆధారంగా మీరు 60 నెలల్లో మొత్తం రూ.1,20,000 కూడబెట్టుకుంటారు. అంటే మీరు చివరికి రూ.1,42,732 మొత్తం కార్పస్?ను అందుకుంటారు.

# దేశ ప్రజలకు ఆర్బీఐ భారీ గుడ్‌న్యూస్ రూ.30 లక్షల వరకు బెనిఫిట్ ఆపై రూ.3 లక్షలు కూడా




రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(=దీ×) బ్యాంకింగ్ రంగంలో సరికొత్త మార్పునకు శ్రీకారం చుట్టింది. జులై 2026 నుంచి కొత్త అంబుడ్స్?మెన్ రూల్స్?ను అమలు చేయనుంది. నూతనంగా ఇంటిగ్రేటెడ్ అంబుడ్స్?మెన్ స్కీమ్?ను తీసుకురానుంది. బ్యాంకులతో పాటు ఎన్?ఎఫ్?బీసీ, ఇతర ఫైనాన్షియర్ సంస్థలన్నీ ఈ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుంది. ఈ కొత్త గైడ్ లైన్స్ ప్రకారం బ్యాంక్ వినియోగదారుల ఫిర్యాదులు వేగవంతం అవ్వడమే కాకుండా బ్యాంకులు తప్పు చేస్తేఇకపై కస్టమర్లకు భారీగా పరిహారం అందనుంది. పరిహారమే కాకుండా కస్టమర్లు అనుభవించిన మానసిక వేదన, ఖర్చులు, సమయం వృథాకు కూడా పెద్ద మొత్తంలో బ్యాంకులు పరిహారంగా అందించాల్సి ఉంటుందని ఆర్బీఐ తెలిపింది. దేశంలోనే బ్యాంకింగ్ వినియోగదారులందరికీ ఈ కొత్త రూల్స్?తో మరింత రక్షణ కలగనుంది. ఈ కొత్త అంబుడ్స్?మెన్స్ విధానం గురించి మరిన్ని పూర్తి వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.రూ.30 లక్షల వరకు పరిహారంగతంలో ఉన్న అంబుడ్స్‌మెన్ రూల్స్ ప్రకారం బాధితులు నష్టపోయినప్పుడు గరిష్టంగా రూ.20 లక్షల వరకు మాత్రమే పరిహారం పొందే అవకాశముంది. అయితే ఇప్పుడు ఆ లిమిట్?ను ఏకంగా రూ.30 లక్షలకు పెంచారు. ఇప్పటినుంచి జరిగిన ఆర్థిక నష్టానికే కాకుండా బాధితుడి ఎదుర్కొన్న మానసిక వేదన, సమయం, ఇతర ఖర్చులకు గాను గతంలో గరిష్టంగా రూ.లక్ష పరిహారం చెల్లించాల్సి వచ్చేది. ఇప్పుడు ఆ పరిమితిని రూ.3 లక్షలకు పెంచుతూ ఆర్బీఐ నిర్ణయం తీసుకుంది. ఈ రూల్స్ వల్ల బ్యాంకింగ్ ఫిర్యాదుల్లో వేగం పెరగడమే కాకుండా కస్టమర్లకు బ్యాంక్ సర్వీసులపై మరింత నమ్మకం పెరగనుంది. అంతేకాకుండా ఆర్థిక సంస్థల జవాబుదారీతనం పెరగడమే కాకుండా పారదర్శత ఏర్పడుతుందని ఆర్బీఐ తన మార్గదర్శకాల్లో పేర్కొంది.వీటన్నింటికీ వర్తింపుదేశంలోని అన్ని బ్యాంకులతో పాటు ఎన్?ఎఫ్?బీసీ సంస్థలు, క్రెడిట్ ఇన్ఫర్మేషన్, నాన్ బ్యాంక్ ప్రీపెయిడ్ పేమెంట్ ఇన్?స్ట్రుమెంట్ ప్రొవేడర్లకు కొత్త అంబుడ్స్?మెన్ రూల్స్ వర్తించనున్నాయి. దీంతో ఇక నుంచి కంపెనీలు ఫిర్యాదుదారుడి కంప్లైంట్స్?పై ప్రత్యేక దృష్టి పెట్టడంతో పాటు జాగ్రత్తగా వ్యవహరించాల్సి ఉంటుంది. లేపపోతే చిన్న తప్పుకే పెద్ద మొత్తంలో పరిహారం చెల్లించాల్సి ఉంటుంది. బ్యాంకులు తమ కస్టమర్ల ఫిర్యాదులను పరిష్కరించేందుకు అంబుడ్స్?మెన్స్ ప్రత్యేక అధికారిని నియమించుకోవాల్సి ఉంటుంది. ఈ అధికారులు బ్యాంకింగ్ రంగంలో బాగా అనుభం కలిగి ఉండాలి. బ్యాంకింగ్ నిర్ణయాలు, కస్టమర్ల హక్కులపై అవగాహన కలిగి ఉండాలి. రిటైర్డ్ అధికారి లేదా ప్రస్తతుం పనిచేస్తున్నవారిలో అనుభవం కలిగినవారి ఉన్నతాధికారులను నియమించుకోవాలి. ప్రతీ బ్యాంకు తమకంటూ సొంత అంబుడ్స్?మెన్స్ డిపార్ట్?మెంట్?ను ఏర్పాటు చేసుకోవాల్సి

బుధవారం, జనవరి 21, 2026
TGTEL/25/A3750 ... నిజమే ... నిజాయితి
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక





# బాక్సాఫీస్ వద్ద పక్కా ప్లానింగ్‌తో వచ్చేస్తున్న స్టార్ హీరో

ఒకవైపు పక్కా మాస్ అవతారంలో గొడ్డలి పట్టుకుని కనిపిస్తూనే, మరోవైపు క్యూట్ ఫ్యామిలీ డ్రామాలో తండ్రి పాత్రతో కన్నీళ్లు పెట్టిస్తారు. కోవిడ్ తర్వాత ఇండస్ట్రీలో ఒక డిఫరెంట్ వేవ్?ను క్రియేట్ చేస్తూ, సక్సెస్ ఫుల్ గా బ్యాక్ టు బ్యాక్ సినిమాలు రిలీజ్ చేస్తున్న ఆ నటుడు ఇప్పుడు తన కెరీర్?లోనే అత్యంత భారీ బడ్జెట్ సినిమాతో బాక్సాఫీస్‌పై దండయాత్రకు సిద్ధమయ్యారు. ఆయన నటనలో ఎంత న్యాచురాలిటీ ఉంటుందో, ఆయన ప్లానింగ్‌లో అంత క్లారిటీ ఉంటుంది.కోవిడ్ తర్వాత.ఇంతకీ ఆ స్టార్ ఎవరో తెలుసా.. నేచురల్? స్టార్? నాని. కోవిడ్ సంక్షోభం తర్వాత టాలీవుడ్ అగ్ర హీరోలు వేగం తగ్గించినా, నాని మాత్రం గేర్ మార్చారు. 2021 డిసెంబర్ 24న 'శ్యామ్ సింగరాయ్' గా వచ్చి బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న నాని, అప్పటి నుండి వెనక్కి తిరిగి చూసుకోలేదు. కేవలం 168 రోజుల వ్యవధిలోనే 2022 జూన్ 10న 'అంటే సుందరానికీ..' అంటూ ఒక డిఫరెంట్ కామెడీ ఎంటర్టైనర్?తో వచ్చారు. ఫలితం ఏదైనా సరే, ప్రేక్షకులకు బోర్ కొట్టకుండా వెరైటీ సబ్జెక్టులను ఎంచుకోవడంలో నాని రూటే సెపరేటు.మాస్ అండ్ క్లాస్2023లో నాని తన నట విశ్వరూపాన్ని చూపించారు. మార్చి 30న 'దసరా' తో మునుపెన్నడూ లేని మాస్ లుక్?లో కనిపించి 100 కోట్లకు పైగా వసూళ్లు సాధించారు. ఆ తర్వాత సరిగ్గా 252 రోజుల గ్యాప్?తో డిసెంబర్ 7న 'హాయ్ నాన్న' అంటూ ఒక ఎమోషనల్ ఫ్యామిలీ డ్రామాతో వచ్చి క్లాస్ ఆడియన్స్?ను మెప్పించారు. ఇలా మాస్, క్లాస్ ప్రేక్షకులను సమానంగా ఆకట్టుకుంటూ తన మార్కెట్?ను విస్తరించుకుంటున్నారు.అర్జున్ సర్కార్ ఐపీఎస్‌గా.గతేడాది మే 1న విడుదలైన 'ఎ×ు 3' నాని కెరీర్?లో ఒక మైలురాయిగా నిలిచింది. ఇందులో అర్జున్ సర్కార్ ఐపీఎస్ పాత్రలో నాని పవర్ ఫుల్ యాక్టింగ్?కు బాక్సాఫీస్ షేక్ అయింది. నాని కెరీర్?లోనే ఇది వన్ ఆఫ్ ది బిగ్గెస్ట్ గ్రాసర్?గా నిలిచింది. కేవలం నటుడిగానే కాకుండా నిర్మాతగా కూడా 'ఎ×ు 2', 'కోర్టు' వంటి సినిమాలతో కొత్త టాలెంట్?ను ఎంకరేజ్ చేస్తూ నాని సక్సెస్ ఫుల్ గా ముందుకు సాగుతున్నారు.ది ప్యారడైజ్ -- కంప్లీట్ మేకోవర్.ప్రస్తుతం అందరి కళ్లు నాని తన ఫేవరెట్ డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెలతో చేస్తున్న 'ది ప్యారడైజ్' పైనే ఉన్నాయి. నాని కెరీర్?లోనే అత్యంత ఖరీదైన చిత్రంగా ఇది రూపుదిద్దుకుంటోంది. మొదట మార్చి 26న విడుదల కావాల్సి ఉన్నా, షూటింగ్ ఆలస్యం వల్ల సమ్మర్ బరిలో నిలిచే అవకాశం ఉంది. ఈ సినిమా కోసం నాని తన లుక్ ను కంప్లీట్ గా మార్చేసి సరికొత్త అవతారంలో కనిపించబోతున్నారు.దసరా తర్వాత ఈ కాంబోలో వస్తున్న రెండో సినిమా కావడంతో అంచనాలు భారీగా ఉన్నాయి. ఒక సినిమా విడుదలైన ఏడాదిలోపే మరో సినిమాతో సిద్ధంగా ఉండటం అంటే అది మామూలు విషయం కాదు. నాని పక్కా ప్రణాళిక, కష్టపడే తత్వమే ఆయన్ని టాలీవుడ్?లో ప్రత్యేకంగా నిలబెట్టాయి. మరి 'ది ప్యారడైజ్' తో నాని ఇంకెన్ని రికార్డులను తిరగరాస్తారో చూడాలి.

# వారసత్వం భారం కాదు గొప్ప అవకాశం



ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న ఆ స్టార్ హీరో ఇప్పుడు తన మనసులోని అసలు మాటను బయటపెట్టారు. వారసత్వం గురించి చాలామంది హీరోలు 'ఒత్తిడి' అని చెబుతుంటే, ఈయన మాత్రం చాలా స్పష్టంగా అది తనకున్న ఒక 'అందమైన అడ్వాంటేజ్' అని తేల్చి చెప్పారు. అంతేకాదు, ఆస్కార్ స్థాయికి ఎదిగినా తనను తాను అంత సీరియస్?గా తీసుకోనని చెబుతూ తన రోజువారీ దినచర్య గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కెరీర్, వ్యక్తిత్వం గురించి వెల్లడించిన ఆ విశేషాలేంటో తెలుసుకుందాం.

వారసత్వంపై క్లారిటీ.ఇటీవల ఒక ప్రముఖ షోలో పాల్గొన్న రామ్ చరణ్, మెగాస్టార్ చిరంజీవి తనయుడిగా పుట్టడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి ఓపెన్ గా మాట్లాడారు. "సినిమా కుటుంబం నుండి రావడం అనేది ఒక అద్భుతమైన అవకాశం. ఇంట్లో ఎంతో అనుభవం ఉన్న వ్యక్తులు ఉన్నప్పుడు మనకు విషయాలు త్వరగా అర్థమవుతాయి. యాక్టింగ్ స్కూల్‌కు వెళ్లి కొత్తగా నేర్చుకునే వారికంటే, ఇలాంటి వాతావరణంలో పెరిగిన వారికి అభ్యాసం అనేది చాలా వేగంగా జరుగుతుంది" అన్నారు చరణ్. తనపై ఎప్పుడూ ఆ వారసత్వం భారం కాలేదని, దాన్ని కేవలం ఒక అవకాశంగానే చూశానని ఆయన స్పష్టం చేశారు.వారసత్వం వల్ల ఎంట్రీ సులభం కావచ్చు కానీ, ప్రేక్షకులు ఆమోదించడం అనేది అతిపెద్ద సవాలు అని రామ్ చరణ్ అభిప్రాయపడ్డారు. "నాకు ఆరంభంలో పెద్దగా కష్టం అనిపించలేదు కానీ, నన్ను ఒక నటుడిగా అంగీకరించడం ప్రేక్షకులకు కష్టమై ఉండవచ్చు. ఎందుకంటే వారి అంచనాలు చాలా ఎక్కువగా ఉంటాయి. కానీ కాలక్రమేణా మనం చేసే పని ద్వారా వారి అభిప్రాయాలు మారుతాయని నేను నమ్ముతాను" అని ఆయన నిజాయితీగా చెప్పుకొచ్చారు.సక్సెస్ మంత్ర.'ఆరచవతీతీచరచవతీతీచర్' వంటి భారీ విజయం తర్వాత కూడా చరణ్ అంత ప్రశాంతంగా ఉండటానికి కారణం ఆయన పాటిస్తునవాతావరణంలో పెరిగిన వారికి అభ్యాసం అనేది చాలా వేగంగా ఒక క్రమశిక్షణే. "నేను నన్ను అంత సీరియస్?గా తీసుకోను. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే నా పని మీద దృష్టి పెడతాను. అది పూర్తికాగానే నేను చేసే పనిని పూర్తిగా మర్చిపోతాను. సక్సెస్ గురించి అతిగా ఆలోచించను" అని చరణ్ తన సింపుల్ లైఫ్ స్టైల్ గురించి వివరించారు. ఈ అలవాటే తనను ఎప్పుడూ ప్రశాంతంగా ఉంచుతుందని ఆయన తెలిపారు.రామ్ చరణ్ ప్రస్తుతం తన తదుపరి చిత్రం 'పెద్ది' షూటింగ్?లో బిజీగా ఉన్నారు. ఈ సినిమాను మార్చి 27, 2026న విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. గ్లోబల్ స్టార్ ఇమేజ్ వచ్చిన తర్వాత చరణ్ నుండి రాబోతున్న ఈ సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. ఎంత ఎదిగినా ఒదిగి ఉండ టం, వారసత్వాన్ని గౌరవిస్తూనే తనకంటూ ఒక సొంత ముద్ర వేసుకో వడం రామ్ చరణ్ ప్రత్యేకత. తనను తాను ఒక సాధారణ వ్యక్తిగా భావి స్తూ కెరీర్?లో ముందుకు సాగుతున్న తీరు నిజంగా అభినందనీయం.

# ఆమె ఫోన్ నెంబర్ కోసం పెద్ద సాహసమే చేశా




చేసింది తక్కువ సినిమాలే అయినా ఊహించని క్రేజ్ తెచ్చుకున్నాడు దర్శకుడు సందీప్ రెడ్డి వంగ. ఒకే ఒక్క సినిమాతో ఓవర్ నైట్ లో స్టార్ గా మారిపోయాడు సందీప్ రెడ్డి వంగ.. తొలి సినిమాతోనే భారీ విజయాన్ని అందుకున్నాడు సందీప్. అర్జున్ రెడ్డి సినిమా భారీ విజయాన్ని అందుకున్న విషయం తెలిసిందే.. ఈ సినిమాతో విజయ్ దేవరకొండ క్రేజ్ కూడా పెరిగిపోయింది. అలాగే ఇదే సినిమాను హిందీలో కబీర్ సింగ్ టైటిల్ తో తీసి మరో భారీ విజయాన్ని అందుకున్నాడు.. ఇక యానిమల్ సినిమా గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. తెలుగు, హిందీ భాషల్లో విడుదలైన యానిమల్ సినిమా భారీ విజయాన్ని అందుకుంది. ప్రస్తుతం ప్రభాస్ తో స్పిరిట్ సినిమా చేస్తున్నాడు ఈ స్టార్ డైరెక్టర్. ఇటీవలేస్పిరిట్ సినిమా నుంచి పోస్టర్ ను కూడా విడుదల చేశారు.దర్శకుడు సందీప్ రెడ్డి వంగా గతంలో ఓ ఇంటర్వ్యూలో సీనియర్ నటి కాంచనను తన సినిమాలో తీసుకోవడం గురించి ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. చాలా మందికి ఆమె ఎక్కడ ఉన్నారో కూడా తెలియదని, ఆర్థికంగా ఆమె పరిస్థితి సరిగా లేదని వార్తలు వచ్చాయి.. కానీ ఆమె ట్రస్టుకు కోట్లు విరాళంగా ఇచ్చారని వంగా స్పష్టం చేశారు. తన పాత్రకు విద్యావంతురాలైన, మనవాడి భావాలను అర్థం చేసుకునే, నిష్కలంకమైన ఇంగ్లీష్ మాట్లాడే నానమ్మ అవసరమని ఆయన తెలిపారు. కాంచన ఢిల్లీ విశ్వవిద్యాలయం నుండి 1960లలో పట్టభద్రురాలైందనే ఒక నేపథ్య కథను కూడా తాను రాసుకున్నానని పేర్కొన్నారు.కాంచనను సినిమాకు తీసుకురావడం ఓ పెద్ద సాహసమేనని వంగా అన్నారు. కృష్ణంరాజుగారి పుట్టినరోజు వేడుకలో తన స్నేహితుడి స్నేహితుడి ద్వారా ఆమె నంబర్ సంపాదించే ప్రయత్నం చేశానని, అలాగే ఒక మేకప్ మ్యాన్ ద్వారా కూడా ప్రయత్నించానని, కానీ ఎక్కడా సమాచారం దొరకలేదని అన్నారు సందీప్. చివరకు ఆమె నంబర్ దొరక్కగా, ఆమెతో మాట్లాడినప్పుడు ఆమె మొదట సంకోచించారని అన్నారు సందీప్. చేద్దాం, చూద్దాం, ఏం చేస్తాం సినిమాలో? అన్నట్లుగా మాట్లాడారు.. అలాగే 34 ఏళ్ల తర్వాత కెమెరాను ఎదుర్కోవడం, డిజిటల్ టెక్నాలజీ అంతా ఆమెకు కొత్తగా అనిపించిందని సందీప్ అన్నారు. తాను, విజయ్ చెన్నై వెళ్లి కాంచనను కలిసినప్పటికీ, ఆమె వెంటనే అంగీకరించలేదని వంగా అన్నారు. దేవుడు పర్మిట్ చేస్తే సెట్?కి వస్తాను అని మాత్రమే ఆమె చెప్పారని, షూటింగ్?కు కేవలం ఎనిమిది రోజుల ముందు ఆమె వస్తారని ఖరారైందని తెలిపారు. ఆమె నాతో మాట్లాడుతూ.. సందీప్, 34 ఏళ్లుగా నాకు ఎవరూ ఎలా నడవాలి, ఎక్కడ కూర్చోవాలి, ఏం ధరించాలో చెప్పలేదు. నువ్వు అది చేస్తున్నావు అని అన్నారు. ఒక ప్రివిలేజ్?గా భావిస్తున్నానని వంగా చెప్పుకొచ్చారు.

# అతను నాకు గురువు.ఎలా ప్రపోజ్ చేస్తా?




ఢీ షో ద్వారా పాపులర్ అయిన వారిలో అక్సా ఖాన్ ఒకరు. తన డాన్స్ తో ప్రేక్షకులను ఆకట్టుకుంది ఈ అందాల తార. డాన్స్ తో పాటు పలు టీవీ షోలో పాల్గొంది, అలాగే సినిమాల్లోనూ చేస్తూ ఆకట్టుకుంది అక్సా ఖాన్. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమె చేసిన కామెంట్స్ ఇప్పుడు వైరల్ గా మారాయి. ఈ ఇంటర్వ్యూలో తన కెరీర్, వ్యక్తిగత జీవితంపై వస్తున్న పలు రూమర్స్?పై క్లారిటీ ఇచ్చింది అక్సా ఖాన్. బిగ్ బాస్ షో గురించి ప్రస్తావించగా.. ప్రతి సంవత్సరం బిగ్ బాస్ టీమ్ తనను అప్రోచ్ అవుతుందని అక్సా ఖాన్ తెలిపింది. అయితే, ప్రస్తుతం తన చేతిలో ఉన్న సినిమా ప్రాజెక్టుల కారణంగా షోలో పాల్గొనలేకపోతున్నానని ఆమె తెలిపింది. బిగ్ బాస్ ఒక మంచి ప్లాట్?ఫామ్ అయినప్పటికీ, తాను సున్నితమైన వ్యక్తిత్వం కలిగిన దానిని కాబట్టి షోకు సెట్ అవ్వనని భావిస్తున్నట్లు చెప్పుకొచ్చింది. అయినప్పటికీ, భవిష్యత్తులో ఛాన్స్ వస్తే ప్రయత్నించాలని ఉందని ఆమె చెప్పుకొచ్చింది.బిగ్ బాస్ అప్డేట్స్ వచ్చే వీడియోలలో తన పేరు తరచుగా వినిపిస్తుంటుందని, తన అభిమానులు కూడా బిగ్ బాస్?కు వెళ్లమని కోరుతుంటారని ఆమె తెలిపారు. ఢీ షోలో తాను రెమ్యూనరేషన్ తీసుకోలేదని, కేవలం ఫేమ్ కోసం మాత్రమే కష్టపడ్డానని స్పష్టం చేసింది అక్సా ఖాన్. మాస్టర్లకు మాత్రమే పారితోషికం లభించేదని, దుస్తులు, ఆహారం వంటి ఖర్చులన్నీ మాస్టర్లకే ఇచ్చేవారని అక్సా ఖాన్ తెలిపింది. ఢీ షో ద్వారానే తనకు మంచి గుర్తింపు, స్టార్?డమ్ లభించాయని, అందుకే తెలుగు ఇండస్ట్రీలోనే ఉండి మంచి మంచి ప్రాజెక్టులు చేయాలనుకుంటున్నానని ఆమె తెలిపింది. ఇక్కడే తన స్థానాన్ని పదిలం చేసుకుంటానని చెప్పుకొచ్చింది.ప్రమోషన్స్ కోసం ప్రస్తుతం తాను మంచి పారితోషికం తీసుకుంటున్నట్లు అక్సా ఖాన్ తెలిపింది. ఢీ నుంచి వచ్చిన ఎవరితోనూ టచ్?లో లేనని అక్సా ఖాన్ స్పష్టం చేశారు. తాను ఎక్కువగా స్నేహపూర్వకంగా ఉండనని, తనకంటూ ఒక ప్రత్యేకమైన జోనర్ అలవాటు అని తెలిపింది. ఒక పెద్ద సర్కిల్ లేకపోతే కెరీర్ నెమ్మదిస్తుందని తాను నమ్మడం లేదని, తాను వర్క్ హాలిక్ లాంటి వ్యక్తి అని, ఇతర విషయాలపై పెద్దగా ఆసక్తి ఉండదని తెలిపింది. తన వివాహం గురించి బయట ప్రచారం జరుగుతోందని, అయితే అది అవాస్తవమని, ఒకవేళ పెళ్లి జరిగితే సోషల్ మీడియా ద్వారా స్వయంగా వెల్లడిస్తానని ఆమె స్పష్టం చేశారు. అలాగే, సుడిగాలి సుధీర్?కు తాను పెళ్లి ప్రపోజ్ చేశాననే రూమర్?ను ఆమె తీవ్రంగా ఖండించారు. సుధీర్ సార్ తనకు మెంటర్, గురువుతో సమానమని, ఆయన పట్ల తనకు ఎంతో గౌరవం ఉందని చెప్పారు. తాను ఒక స్టూడెంట్?గా ఆయన నుంచి చాలా నేర్చుకున్నానని, అలాంటి గురువుకు ఎలా ప్రపోజ్ చేస్తానని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. ఈ రూమర్స్ వల్ల తాను చాలా బాధపడ్డానని, ఇదంతా ఎవరు తెలియదని అన్నారు. రిలేషన్?షిప్ రూమర్స్ గురించి మాట్లాడగా, తాను ఇంకా సింగిల్?నని అక్సా ఖాన్ తెలిపింది.

# సినిమా సూపర్ డూపర్ హిట్ డిస్ట్రిబ్యూటర్స్ బయ్యర్స్ కూడా ఫుల్ హ్యాపీ



మాస్ మహారాజా రవితేజ సంక్రాంతి బ్లాక్ బస్టర్ 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'. కిషోర్ తిరుమల దర్శకత్వంలో, సుధాకర్ చెరుకూరి ఎసచవతీతీచల్?వి సినిమాస్ బ్యానర్?పై నిర్మించిన ఈ ఫ్యామిలీ ఎంటర్?టైనర్ లో డింపుల్ హయతి, ఆషిక రంగనాథ్ కథానాయికలుగా నటించారు. జనవరి 13న గ్రాండ్?గా విడుదలైన ఈ సినిమా సంక్రాంతి బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకుని హౌస్ ఫుల్ గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా నిర్మాత సుధాకర్ చెరుకూరి విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.భర్త మహాశయులకు విజ్ఞప్తి బ్రేక్ ఈవెన్ అవ్వడం చాలా హ్యాపీ గా ఉందని.. ఆంధ్ర మొత్తం ఆల్మోస్ట్ అయింది. ఇది లాంగ్ వీకెండ్. సోమవారం కూడా హాలిడే. నైజం తో పాటు మిగతా ఏరియాలో కూడా అయిపోతాయని అన్నారు. ఆడియన్స్ నుంచి చాలా అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. అలాగే డిస్ట్రిబ్యూటర్స్ బయ్యర్స్ కూడా చాలా హ్యాపీగా వుండటం మాకు ఎంతో ఆనందం ఇచ్చిందని అన్నారు. మేము పండగకి రావాలనే ఈ సినిమాని మొదలుపెట్టాం. 65 రోజుల్లో పూర్తి పండగకి ఒక మంచి ఫ్యామిలీ ఎంటర్టైనర్ లాగా ఈ సినిమాని తీసుకురావాలని ఉద్దేశంతోనే ప్రారంభించాం. సినిమాని అడుయన్స్ అద్భుతంగా ఎంజాయ్ చేస్తున్నారు. ఇలాంటి సినిమాలు మరిన్ని చేయాలనే భావిస్తున్నాంఈ సినిమా కోసం దర్శకుడు తిరుమల కిషోర్ ప్రమోషన్స్ లో కూడా చాలా ఇన్వాల్వ్ అయ్యారు. మా డైరెక్టర్, హీరో హీరోయిన్స్ ప్రమోషన్స్ కి చాలా సపోర్ట్ చేశారు. రేపటి నుంచి ప్రమోషన్స్ టూర్స్ కూడా ఉంటాయి.

# నేను మనుషుల ప్రాణాల కోసం పోరాడుతున్నా



ప్రముఖ నటి రేణు దేశాయ్.. ఇటీవలే సెకండ్ ఇన్నింగ్స్ మొదలు పెట్టి సినిమాలు చేస్తూ దూసుకుపోతున్నారు. ఒకప్పుడు హీరోయిన్ గా రాణించిన రేణు దేశాయ్.. ఆతర్వాత సినిమాలకు బ్రేక్ ఇచ్చారు. ఇక రవితేజ నటించిన టైగర్ నాగేశ్వరరావు సినిమాతో రీ ఎంట్రీ ఇచ్చారు. ఈ సినిమా పెద్దగా విజయం సాధించలేదు. అలాగే ఇటీవల బ్యాడ్ గార్ల్స్ అనే సినిమాలో నటించారు. సినిమాలతో పాటు రేణు దేశాయ్ సోషల్ మీడియాలోనూ చాలా యాక్టివ్ గా ఉంటారు. ముఖ్యంగా సమాజంలో జరిగే విషయాల పైన ముగా జీవాల సంరక్షణ పై ఆమె తన అభిప్రాయాలను సూచనలను సోషల్ మీడియా వేదికగా రూమర్స్ చెక్కర్లు కొడుతున్నాయి.రేణు దేశాయ్ రాజకీయాల్లోకి చేరుతున్నారని వార్తలు పుట్టుకొచ్చాయి. రాజకీయ పార్టీలో ఆమె చేరనున్నారని జోరుగా ప్రచారం జరిగింది. అలాగే రీసెంట్ గా రేణు దేశాయ్ మీడియా వ్యక్తి పై సీరియస్ అవ్వడం కూడా పెద్ద చర్చకు దారితీసింది. దాంతో ఆమె పై కొందరు నెగిటివ్ కామెంట్స్ చేస్తున్నారు. తన పై వస్తున్న రూమర్స్ అలాగే ట్రోల్స్ పై రేణు దేశాయ్ స్పందించారు. ఈ మేరకు ఆమె ఓ వీడియోను విడుదల చేశారు.

Editor Boddupally Mallaiah 3-62, Yendabetla, Nagarkurnool, Telangan - 509209, Publisher, Owner And Printer, Gundur Shyam ,
Shyam Agencies Telkapally(M), Telangana 509385. Published 2-48/1 Near Hanuman Temple, Telkapally(M) Dist.Nagarkurnool, Telangana 509385.
Ph 9441946907, Email : nijamenijayithi@gmail.com Website : nijamenijayithi.com